Sweken IT Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి: 35 సంచిక : 167 విశాఖపట్నం, 13 ఏప్రిల్ 2025 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సిట్టింగ్ జడ్జితో పీఆర్‌సీ సంఘం

ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ సూచన



**అమరావతి, (విశాఖ సమాచారమ్):–** సిట్టింగ్ జడ్జి లేదా ముగ్గురు సభ్యులతో పీఆర్‌సీ సంఘం వేయాలని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ సూచించారు. గత ప్రభుత్వం ఉద్యోగులను వేధించిందని అన్నారు. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. "విశ్రాంత ఐఏఎస్‌తో కూడిన

(మిగతా 2లో)

## పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే

- మంత్రి నారా లోకేశ్
- ఏపీ ఇంటర్ ఫలితాలు వెల్లడి
- మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు





**అమరావతి, విశాఖ సమాచారమ్:** ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యార్థులు ఎంతో ఆతృతగా ఎదురు చూసిన ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్ష ఫలితాలను ఏపీ ఇంటర్ బోర్డు విడుదల చేసింది. ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ శనివారం విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోద్కెంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోద్కెందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు.

(మిగతా 2లో)

## సినీ హబ్‌గా విశాఖ

- స్టూడియో స్థాపనకు అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ల ఆసక్తి
- ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌కు భూమి కేటాయిస్తాం
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** సినిమా పరిశ్రమను తరలించడం ద్వారా విశాఖను సినీ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. హైదరాబాద్‌లో సినీ పరిశ్రమకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయడం కూడా దీనికి ఒక కారణంగా పేర్కొన్నారు. కేవలం ఒక క్లబ్ గానే కాకుండా సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడ శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని తెలిపారు. తిమ్మాపురం సమీపంలోని ఫిల్మ్ నగర్ సెంటర్ ను శనివారం సందర్శించిన ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేకమంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. అల్లు అరవింద్ వంటి స్టార్ ప్రొడ్యూసర్ లు స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ క్లబ్ లో లేని విధంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోర్ కమిటీ సభ్యుల తదనంతరం వారి వారసులు ఆ పదవుల్లో ఉండేలా నిబంధనలు మార్చుకున్నారని విమర్శించారు. విశాఖలో ప్రతిష్టాకరమైన వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, సెంచరీ క్లబ్ వంటి క్లబ్ లు అనేక ఏళ్లుగా నడుస్తున్నా,

(మిగతా 2లో)

## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం ఉండదు

- వెంకయ్య నాయుడు



**తిరుపతి, (విశాఖ సమాచారమ్):–** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ మాత్రమేనని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా

(మిగతా 2లో)

## నెల్లూరు జిల్లాలో అమోనియా లీక్

### పరుగులు తీసిన కార్మికులు

**టీపీగూడూరు:** నెల్లూరు జిల్లాలోని టీపీగూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్‌తో కార్మికులు పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు అస్వస్థతకు గురికాగా.. నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ వ్యాపించింది. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా మాస్కులు ధరించారు.

**అందరూ క్షేమం: నెల్లూరు ఆర్డీవో**

టీపీ

(మిగతా 2లో)



## విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

### సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు పిలుపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తోందని సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు మండిపడ్డారు.

విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ కార్మికుల్ని రెగ్యులర్ చేయాలని శనివారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింగరావు మాట్లాడుతూ , గత ప్రభుత్వం విద్యుత్ రంగానికి నష్టం కలిగించే ఒప్పందాలను, ప్రజలపై భారాల పెంచే చర్యలు చేపట్టిందని.దీనికి వ్యతిరేకంగా అధికారంలోకి వస్తే విద్యుత్ రంగంలో జరిగిన అక్రమాలను వెలికి తీసి రద్దు చేస్తామని, ప్రజలపై భారాల మోపం అని తెలుగుదేశం పార్టీ చెప్పిందని. దీనికి భిన్నంగా ఈ పది నెలల కాలంలో ట్రూ అఫ్ చార్జీల పేరుతో 15వేల కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందని విమర్శించారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సేకీతో ఒప్పందం చేసుకొని విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిందని, ఈ ఒప్పందవలన రాష్ట్ర ప్రజలపై 32 వేల కోట్ల రూపాయలు భారాలు పడ్డాయని దీని రద్దు చేయాల్సింది పోయి తెలుగుదేశం ప్రభుత్వం సేకీ ఒప్పందం రద్దు చేయడం కుదరదని చెప్పడం దుర్మార్గమన్నారు . తెలుగుదేశం ప్రభుత్వం మద్దతుతోటే




కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో జరిగిన ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించడం అంటే కార్పొరేట్ కంపెనీల లబ్ధి కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఉందని దశమెత్తారు. గత ప్రభుత్వం షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ తో స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని కుదుర్చుకుందని, అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని,స్మార్ట్ మీటర్ లు బిగిస్తే పగలగొట్టండని ప్రగల్భాలు పలికిన తెలుగుదేశం ఈరోజు అదే స్మార్ట్ మీటర్లు ఇంటింటికి బిగించే చర్యలు చేపడుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరుగుతున్నాయని. చండీగర్, మహారాష్ట్ర , కశ్మీర్ వంటి చోట్ల విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు ఐక్యంగా పోరాడి విద్యుత్ రంగాన్ని రక్షించుకుంటున్నారని చెప్పారు. 85 లక్షల కోట్ల విలువైన ఆస్తులున్న

(మిగతా 2లో)

## విశాఖ నుంచి 42 వేసవి ప్రత్యేక రైళ్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వేసవి రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది. విశాఖ-బెంగళూరు, విశాఖపట్నం– తిరుపతి, విశాఖపట్నం– కర్నూలు సిటీ మధ్య మొత్తం 42 వేసవి వీక్లీ ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఏప్రిల్ 13 నుంచి మే నెలాఖరు నుంచి ఈ రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి.

**విశాఖపట్నం– బెంగళూరు**

విశాఖపట్నం– బెంగళూరు (ట్రైన్ నం.08581/08582) ఆది వారం, తిరుగు ప్రయాణంలో సోమవారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడురు, రేణిగుంట, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

**విశాఖపట్నం– తిరుపతి**

విశాఖపట్నం నుంచి తిరుపతికి (08547) ప్రతి బుధవారం, తిరుగు ప్రయాణంలో (08548) గురువారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలోఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

**విశాఖ–కర్నూలు సిటీ**

ప్రతి మంగళవారం

(మిగతా 2లో)

## ఇంటర్ వొకేషనల్ ఫలితాలులో సత్తా చాటిన బీవీకే జూనియర్ కాలేజీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** విశాలాక్షి నగర్ బీ వీ కే జూనియర్ కాలేజీ ఈ సంవత్సరం ఇంటర్ వొకేషనల్ కోర్సు ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ తో మార్కులు సాధించి సత్తా చాటిన తొమ్మిది మంది విద్యార్థులు వివరాలు. ఎం.ఎల్.టి.విభాగంలో బి.సంధ్య –:459, పి.జయవర్ధన్– 443, షేక్ ముష్కాన్ – 446, ఎన్. వెంకటలక్ష్మి –:441, టి.మణికంఠ– 438, ఎమ్ .విజయ్ భార్గవ్ – 432, ఎన్ . అమృత– 423, పి. హేమలత– 421, ఎమ్.సోమేశ్వర్ రెడ్డి– 409 మార్కులు సాధించారు.

బీ వీ కే సంస్థ క్రమశిక్షణ గల విద్యా సంస్థ, అనేక రకాల వొకేషనల్ కోర్సులు లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న సేవా సంస్థ.

ఉపాధి అవకాశాలు కల్పించే వొకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్న బీ వీ కే జూనియర్ కాలేజీ విశాలాక్షి నగర్ నందు ఈ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించారు.

ఈ సదావకాసం సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

## భారత్- అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం?



**ఢిల్లీ:** అధిక టారిఫ్ నుంచి మన దేశానికి 90 రోజుల గడువును అమెరికా ఇచ్చిన నేపథ్యంలో, ఈలోగానే ఇరు దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఒప్పందం చర్చలను మొదలుపెట్టడానికి అవసరమైన షరతులకు ఇప్పటికే తుదిరూపు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇరు దేశాలూ మేలని భావించే పక్షంలో, మధ్యంతర ఒప్పందం కుదిరేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు. వాణిజ్య ఒప్పందంపై తొలి దశ చర్చలను సెప్టెంబరు–అక్టోబరు కల్లా పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 కల్లా 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనీ లక్ష్యంగా పెట్టుకున్నారు. 'పని మొదలైంది. వాణిజ్య ఒప్పందంపై చర్చల విషయంలో ఇతర దేశాలతో పోలిస్తే భారత్ చాలా ముందుంద'ని ఆ అధికారి తెలిపారు. భారత్ వస్తువులపై 26% సుంకాన్ని ఈనెల 2న అమెరికా ప్రకటించింది. జులై 9 వరకు దీనికి విరామాన్ని ఇస్తున్నట్లు ఈనెల 9న స్పష్టం చేసింది. అయితే ప్రపంచ దేశాలతో పాటు 10% సుంకం మాత్రం మన ఉత్పత్తులపై విధిస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ త్వరలోనే మనదేశంలో పర్యటించనున్నారు.

చైనా నుంచి ఎఫ్‌డీఐలను ప్రోత్సహించం: చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను ప్రోత్సహించాలని మనదేశం భావించడం లేదని మంత్రి పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. 2020లో చైనాపై విధించిన పెట్టుబడుల ఆంక్షలను సడలించే అవకాశం లేదని సంకేతాలిచ్చారు. అప్పుడు జారీ చేసిన విధానం ప్రకారం.. భారత్‌తో సరిహద్దును పంచుకుంటున్న దేశాల నుంచి, ఏ రంగంలోకి ఎఫ్‌డీఐ రావాలన్నా, కేంద్రప్రభుత్వ అనుమతులు పొందాల్సిందే.

**జాతి ప్రయోజనాలను పణంగా పెట్టం: గోయల్**

అమెరికాతో ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్యం (బీటీఏ)పై చర్చలు కొనసాగుతాయని, అదే సమయంలో దేశ, ప్రజల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడుతూనే ఉంటుందని, తొందరబాటు నిర్ణయాలేవీ ఉండవని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. 'ఇండియా ఫస్ట్' స్ఫూర్తితోనే అన్ని చర్చలు ముందుకెళతాయని.. 2047 కల్లా 'వికసిత్ భారత్' దిశగా అడుగులు పడేలా చూస్తామని అన్నారు. 'బెదిరింపుల వల్ల హడావుడిగా చర్చలు జరగవని చాలా సార్లు చెప్పాను. గడువు పెట్టుకోవడం మంచిదే. చర్చల వేగవంతాన్ని అది ప్రోత్సహిస్తుంది. అయితే జాతి ప్రయోజనాలను మాత్రం పణంగా పెట్టం. ఎట్టి పరిస్థితుల్లోనూ అది మంచిది కాద'ని ఆయన అన్నారు.

## చంద్రుడిపై మానవ వ్యర్థాలు ఏం చేద్దాం?

### మంచి ఐడియా ఇస్తే రూ.25 కోట్ల ప్రైజ్: నాసా ఆఫర్




**ఇంటర్నెట్ డెస్క్:** జాబిల్లిపై ఉన్న మానవ వ్యర్థాలను తొలగించడం లేదా నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఐడియాలు ఇవ్వాలంటూ నాసా ఆహ్వానం ఇచ్చింది. వినూత్న పరిష్కారం కోసం ఐడియా ఇచ్చిన వారికి 3 మిలియన్ డాలర్ల బహుమతి ప్రకటించింది. చంద్రుడిపై దాగిఉన్న పలు విషయాలను తెలుసుకునేందుకు చాలా దేశాలు ఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. దాదాపు 50 సంవత్సరాలుగా అమెరికా అంతరిక్ష సంస్థ నాసా జాబిల్లిపై తన వ్యోమగాములను

(మిగతా 2లో)

## అంబేద్కర్ జయంతిని శాంతియుతంగా జరుపుకోవాలి



తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- ఈ నెల 14 న జరగబోవు అంబేద్కర్ జయంతి శాంతి యుతంగా జరుపుకోవాలని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జరిగిన గొడవల దృష్ట్యా మండలంలో ఎటువంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండల పరిధిలో ప్రత్యేక బృందాన్ని పంపించినట్లు తెలిపారు. ఒక సీఐ ఒక ఎస్సై మరియు స్పెషల్ పార్టీ కానిస్టేబుల్స్ ఆరుగురిని కేటాయించారన్నారు. అంబేద్కర్ జయంతి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆ మహాత్ముని ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించాలని డీ జే లు పెట్టీ ధ్వని కాలుష్యం మరియు మద్యం వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు ఇవ్వకుండా ఆడవారికి ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, మరియు పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తూ అంబేద్కర్ జయంతి ని ఆనంద వాతావరణంలో ఎటువంటి కుల, మత భేదాలు లేకుండా జరుపుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## పోలమాంబ వార్షిక జాతరను వైభవంగా నిర్వహిస్తాం!..ఆలయ ఈఓ గాయత్రి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఈ నెల 15వ తేదీ మంగళవారం పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహనాధికారిణి గాయత్రి తెలిపారు. దీనికి సంబంధించి దేవాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు శర వేగంగా జరుగుతున్నా యన్నారు. ఏప్రిల్ 4వ తేదీ శుక్రవారం నుంచి మే 6వ తేదీ మంగళవారం వరకు ఆలయంలో వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. 14వ తేదీ సోమవారం తోలేళ్ళ ఉత్సవం, 15వ తేదీ మంగళవారం అనుపు ఉత్సవం, 22వ తేదీ మంగళవారం మారువారం, 26వ తేదీ శనివారం మహా అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తా మన్నారు. ఆ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తా మన్నారు. వృద్ధులకు, చిన్న పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. భక్తుల కోసం చలువ పందిళ్ళు వేసి క్యూ లైన్లు ఏర్పాటు చేశా మన్నారు. మంచి నీరు, మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేశా మన్నారు. చిన్న పిల్లలకు పాలు, బిస్కట్లు పంపిణీ చేస్తా మన్నారు. వీటికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న తూర్పు నియోజవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతన రెడ్డి మాట్లాడుతూ పెద వాల్తేరు చుట్టుప్రక్కల గల 14 గ్రామాల ఇలవేల్పు అయిన శ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంలో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ మీడియా సమావేశంలో ఆలయం మాజీ చైర్మన్ మరడ వెంకట శ్రీనివాస రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నపిల్లి ఆనందరెడ్డి, టీడీపి నాయకుడు దేముడు బాబు, దేవస్థానం పురోహితులు పి.శ్రీనివాస చక్రవర్తి ఆచార్యులు, శ్రీనివాస శర్మ, అప్పలా చార్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో సత్తా చాటిన విద్యార్థినులు

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):- కోటబొమ్మాళి కేజీబీవీ లో ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం చదువుతున్న జి.దీపికకు 425 మార్కులు సాధించగా ద్వితీయ సంవత్సరం చదువుతున్న జె. కోమలత కు 942 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ కింతలి లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 15 ఇళ్లున్న ఊరికి రు.2 కోట్లతో దారి



సాలూరు మండలం తోణాం పంచాయతీ శిఖరాగ్ర గ్రామం బింగుడువలసకు ఎట్టకేలకు రహదారి నిర్మిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఆ గ్రామానికి రహదారి లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామానికి మట్టి రోడ్డు వేసే ప్రయత్నం చేశారు. కిలోమీటరున్నర దూరమున్న ఈ మార్గంలో కేవలం 400 మీటర్లు వేసిన తర్వాత నిధులు చాలకపోవడంతో పనులు ఆగిపోయాయి. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో ఆ రహదారి గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం దిగువమెండంగి-బూర్జ ప్రధాన రహదారి నుంచి శిఖరాగ్ర గ్రామం బింగుడువలసకు 1.4 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు వేస్తోంది. దీని కోసం రూ.2 కోట్లు మంజూరు చేసింది. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో కేవలం 13 ఇళ్లు మాత్రమే ఉన్నాయి. 55 మంది జనాభా. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఐటీడీఏ ఏఈ సంతోష్‌కుమార్ తెలిపారు.

## రూ.661 కోట్ల స్థిరాస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు

### 'నేషనల్ హెరాల్డ్' కేసులో కీలక చర్యలు



దిల్లీ : నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది. దిల్లీ, ముంబయి, లఖ్‌నవూల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడిరచింది.

నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది.

ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ

### రూ. 4,470 కోట్లు విడుదల



అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఏపీలోని డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4,470 కోట్లు విడుదల చేసింది. వినియోగదారులకు బదలాయిస్తున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025- 26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధుల విడుదలకు పాలనా అనుమతి లభించింది. సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవర్ కోఆర్డినేషన్ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

## విద్యార్థులకు అవగాహన సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):- విజయనగరం జిల్లాలోని ఆదర్శ పాఠశాల అయినటువంటి అక్కివరంలో వృత్తి విద్యా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు 12 రోజులు ఇంటర్న్ షిప్ కు పంపుతున్నట్లు ప్రధానోపాధ్యాయిని సిహెచ్ సంధ్య తెలిపారు. ఇందులో భాగంగా గురువారం సవరవల్లి లోని సాయి కృష్ణ మెకానిక్ గ్యారేజ్ నందు శిక్షణ ఇస్తున్నట్లు ఒకేషనల్ శిక్షకరాలు ఎస్.ధనలక్ష్మి, మెకానిక్ గురుమూర్తి, బైక్ నిర్మాణ వ్యవస్థ పై అవగాహన కల్పించారు.

## 2026 జూన్ నాటికి మూడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి

సబ్బవరం: రాష్ట్రంలో 2026 జూన్ నాటికి మూడు లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు జరిపిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అన్నారు. ఆయన శనివారం మండలంలోని గంగవరం, వెదుళ్ళ నరవ, పైడివాడ అగ్రహారం పైడివాడ అగ్రహారం, గ్రామాలలో అర్బన్ హౌసింగ్ స్కీంలో మంజూరు చేసిన గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2026 జూన్ నాటికి వైకాపా హయాంలో ఇచ్చిన గృహాలన్నింటినీ పూర్తి చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఏ శ్రీనివాసరావు, ఏఈలు కేవీ సూర్యరావు, ఎం. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రద్దీ రోడ్లపై అలా చేయకండి

### ఆవుకు రొట్టె విసిరిన వ్యక్తికి ఢిల్లీ సీఎం హిత బోధ



దిల్లీ: దేశ రాజధాని దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేసిన పని అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆమె వెళ్తున్న మార్గంలో ఓ వ్యక్తి రద్దీగా ఉన్న రోడ్డుపై ఆవుకు ఆహారం విసిరేయడాన్ని చూశారు. దీంతో వెంటనే కాన్వాయ్ ఆపి ఆ వ్యక్తి వద్దకు వెళ్లి మాట్లాడారు. తాను ముఖ్యమంత్రినని పరిచయం చేసుకున్న ఆమె . ఇంకోసారి అలా చేయొద్దని చేతులు జోడించి రిక్వెస్ట్ చేశారు. ఇలాంటి చర్యల వల్ల మూగజీవాలతో పాటు వాహనదారులకూ ప్రమాదమేనన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆమె తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.

"ఈ రోజు దిల్లీ ( వీధుల్లో వెళ్తుండగా ఓ వ్యక్తి కారులో నుంచి ఆవుకు రొట్టె ముక్క విసరడం చూశా. వెంటనే కారు ఆపి ఆయన వద్దకు వెళ్లా. ఇలాంటివి ఇంకోసారి చేయొద్దని చెప్పా. రొట్టె కేవలం ఆహారం మాత్రమే కాదు.. మన సంస్కృతి, సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీక. ఇలా రద్దీగా ఉన్న రోడ్లపైకి ఆహారాన్ని విసిరేయడం వల్ల వాటిని తినేందుకు ఆవులు, ఇతర జంతువులు అక్కడకు వస్తాయి. అప్పుడు మూగజీవాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. వాహనదారులు, రోడ్లపై నడిచే వారికీ ప్రమాదమే. అంతేకాదు.. ఆహారాన్ని ఇలా అగౌరవపర్చకూడదు. జంతువులకు ఆహారం పెట్టాలనుకుంటే.. గోశాలల వంటి ప్రాంతాలకు వెళ్లండి. అదే మన విలువలు, బాధ్యతలను చాటిచెబుతుంది. దిల్లీ వాసులందరికీ నా అభ్యర్థన ఒక్కటే. రోడ్లపై ఆహారాన్ని విసరొద్దు. మూగజీవులను ప్రేమించండి. మన సంస్కృతిని గౌరవించండి. రహదారి భద్రతను పాటించండి" సీఎం రేఖా గుప్తా రాసుకొచ్చారు.

దిల్లీలోని హైదర్‌పుర్ ఫ్లైఓవర్‌పై శనివారం ఈ ఘటన జరిగింది. దాదాపు 15 నిమిషాల పాటు సీఎం తన కాన్వాయ్‌ను నిలిపేసి వాహనదారులతో మాట్లాడారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

## కేజీబీవీలో కాంపౌండ్ వాల్ అదనపు తరగతులను ప్రారంభించిన గంటా



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):- భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు భీమునిపట్నం గొల్లల పాలెం లో ఉన్న కేజీబీవీ పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను అదరపు తరగతులు ప్రారంభించారు. రూ 34.80 లక్షల తో ప్రహరీ గోడ అదే విధంగా రూ 41.60 లక్షలతో అదనపు తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 2,3 వార్డుల కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి , గంట అప్పలకొండ, టిడిపి సీనియర్ నాయకులు గాడు అప్పల నాయుడు, జనసేన పార్టీ 1వ వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి, టిడిపి నాయకులు అనిల్ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

(మొదటి పేజీ తరువాయిలు)

## సిట్టింగ్ జడ్జితో

పీఆర్‌సీ వద్దు. సిట్టింగ్ జడ్జి లేదా ముగ్గురు సభ్యులతో పీఆర్‌సీ సంఘం వేయాలి. పీఆర్‌సీ ఇచ్చేంత వరకు ఐఆర్ ప్రకటించాలి. కనీసం ఒక్క డీఏ అయినా ప్రకటించాలి. సీపీఎస్ అంశంపై ఓ స్పష్టత ఇవ్వాలి" అని గవర్నర్‌ను కోరారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులకు రూ.25 వేల కోట్ల బకాయిలు అందాల్సి ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.6,200 కోట్లు చెల్లించిందని చెప్పారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

### పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే

ఈసారి ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందకండి. దీనిని ఒక అడుగుగా భావించి, మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం. ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు. మీరు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**కృష్ణా జిల్లాదే అగ్రస్థానం**

ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం

రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం

తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం

రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లాకు ఆఖరి స్థానం

కాగా, ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షలకు పైగా విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరంతా ఎప్పుడెప్పుడా అని ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. విద్యార్థులు పరీక్ష ఫలితాల కోసం ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో ష్ట్రజూం://తీవంబశ్రీ‌రెపఱవ.%ఖ%జూ.ప్రశీ.ఱఅ లో రిజల్ట్ చూడవచ్చు. అలాగే మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు హాయ్ అని మెసేజ్ పెట్టినా.. ఫలితాలు తెలుసుకోవచ్చు. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఈ ఎగ్జామ్స్ జరిగిన విషయం తెలిసిందే.

**మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తారనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఫెయిల్ అయిన విద్యార్థులు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఈ నెల 15 నుంచి 22 వరకు ఫీజు చెల్లించాలి. వచ్చే నెల (మే) 12 నుంచి 20 వరకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ జరగనున్నాయి. రెండు సెషన్లలో పరీక్షలు జరగనుండగా ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.30 గంటల నుంచి 5.30 వరకు నిర్వహిస్తారు. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మే 28 నుంచి జూన్ 1 వరకు జరుగుతాయి.

## సినీ హబ్‌గా విశాఖ

ఫిల్మ్ నగర్ సెంటర్ లా ఎప్పుడూ వివాదాస్పదం కాలేదన్నారు.

ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం గతంలో తొట్లకొండపై ప్రభుత్వమిచ్చిన 10 ఎకరాల భూమిపై పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తపరచడంతో వెనక్కి తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ పరిశ్రమకు చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో చర్చించి సెంటర్ కు అవసరమైన భూమిని కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.

**రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారు**

వైసీపీ హయంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను రాజకీయ పునరావాస కేంద్రంగా తయారు చేశారని గంటా మండిపడ్డారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా తనపై ఉందన్నారు. మధ్యతరగతికి సైతం అందుబాటులో ఉండేలా సభ్యత్వ రుసుం నిర్ణయించిన సెంటర్ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండాలనే ఆలోచనతో పాత కమిటీని రద్దు చేసి, కొత్తగా ఎన్నికలకు వెళ్లాలని సభ్యులు నిర్ణయించారని వివరించారు. రాజకీయాలకు, గ్రూపులకు తావు లేకుండా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడిగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ఉన్నతమైన క్లబ్ గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు.

## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం ఉండదు

ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు.

## నెల్లూరు జిల్లాలో అమోనియా లీక్

గూడూరులో అమ్మోనియా లీకేజీపై నెల్లూరు ఆర్డీవో వివరణ ఇచ్చారు. నీటి ఆధారిత గ్యాస్ కంపెనీలో అమ్మోనియా లీకేజీ అయ్యిందన్నారు. గ్యాస్ లీక్ కాగానే అలారం మోగిందని, వెంటనే సిబ్బంది భయంతో పరుగులు తీశారని అన్నారు. బయటకు వచ్చే సమయంలో కిందపడి కొందరికి గాయాలైనట్లు చెప్పారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని, అందరూ క్షేమంగా ఉన్నారని అన్నారు.

## విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

విద్యుత్తు రంగాన్ని కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టడానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం పావులు కదుపుతుందని, విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యుత్ ఉద్యోగులతో పాటు రాష్ట్ర ప్రజలపై కూడా ఉందని అన్నారు. విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులు దుర్భరమైన పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారని. ప్రతి సంవత్సరం వందల మంది కాంటాక్ట్ కార్మికులు కరెంట్ షాక్ గురై ఉద్యోగులు మరణిస్తున్నారని, కాంట్రాక్ట్ కార్మికులకి భద్రత లేకుండా పోతున్నదని, పీస్ రేటు కాంట్రాక్టు పేరు ఉద్యోగుల శ్రమనే దోచుకుంటున్నారని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులందరూ సంస్థను రక్షించుకోవడానికి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయడానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేపాడ సత్యనారాయణ, అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఏపీ ఈపీడీసీఎల్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసు, పి.రాజశేఖర్, స్టోర్ హమాలిస్ కార్యదర్శి ఆరోగ్యదాస్, గౌరవ అధ్యక్షులు ఆర్కే.ఎస్.వి కుమార్, షిఫ్ట్ ఆపరేటర్ యూనియన్ నాయకులు అప్పారావు, అవతారం, ప్రేమ చంద్రశేఖర్, ఆర్ .సత్యారావు ,శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు.

## విశాఖ నుంచి 42 వేసవి ప్రత్యేక రైళ్లు

విశాఖ నుంచి కర్నూలు సిటీకి (08545), తిరుగు ప్రయాణంలో బుధవారాల్లో (08546) రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, డోన్ స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రైళ్ల తేదీల వివరాలు వెల్లడయ్యాయి గానీ, ఏ సమయానికి బయల్దేరతాయనే వివరాలు వెల్లడించలేదు.

## చంద్రుడిపై మానవ వ్యర్థాలు ఏం చేద్దాం?

పంపుతోంది. దీంతో అక్కడ మానవ వ్యర్థాలు కుప్పగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే నాసా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. వాటిని తొలగించేలా లేదా రీసైక్లింగ్ చేసేలా వినూత్న పరిష్కారం చెబితే 3 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.25 కోట్లు) నజరానా అందిస్తామని తెలిపింది.

నాసా 1969 నుంచి 1972 మధ్యకాలంలో అపోలో మిషన్ ద్వారా వ్యోమగాములను చంద్రుడిపై పరిశోధనల కోసం పంపించింది. ఆరుసార్లు విజయవంతంగా మిషన్ల ల్యాండింగ్స్ జరిగాయి. వ్యోమగాములు పరిశోధన కోసం జాబిల్లి నుంచి కొంత సమూనా తీసుకువచ్చాయి. అయితే.. లూనార్ మాడ్యూల్‌లో నిల్వ ఉంచే స్థల పరిమితిని దృష్టిలో ఉంచుకున్న వ్యోమగాములు అనవసరమైన వస్తువులను బయటకు విసిరేసి వచ్చారని నాసా తాజాగా తెలిపింది.

వీటిలో మానవ వ్యర్థాలే అధిక మొత్తంలో ఉన్నట్లు వెల్లడించింది. వీటిని చిన్నచిన్న బ్యాగుల్లో ఉంచి జాబిల్లిపై పడేసి వచ్చారని తెలిపింది. ఇలా మొత్తం 96 సంచుల వ్యర్థాలు చంద్రుడిపై ఉన్నాయి. వాటిని అక్కడినుంచి తొలగించాల్సిన అవసరాన్ని దృష్టిలోపెట్టుకున్న నాసా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. లూనార్ సైకిల్ ఛాలెంజ్ పేరిట దీన్ని ప్రారంభించింది. వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఐడియాలు ఇవ్వాలంటూ ఆహ్వానం పలికింది. ఈ ఛాలెంజ్‌లో గెలిచిన వారికి 3 మిలియన్ డాలర్లు అందజేస్తామని ప్రకటించింది.

చంద్రుడిపైనే కాక అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు తాము ఉపయోగించిన వస్తువులను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగిస్తుంటారు. అక్కడ ఉండే మానవ సంబంధింత వ్యర్థాలను నిర్మూలించాలన్నా, తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నా సవాళ్లతో కూడుకున్న అంశం. ఈ కోణంలోనూ ఆలోచించిన నాసా తాజాగా ప్రకటన చేసింది. భవిష్యత్తులో చందమామ పైకి మానవులను తీసుకెళ్లడం.. అక్కడ వారి జీవన విధానాన్ని మెరుగుపరచడంలో ఇప్పుడు ఇచ్చే ఐడియా ఎంతో కీలకమవ్వనున్నట్లు తెలుస్తోంది.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో మరుపాక ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ఇంటర్మీడియట్ ఫలితాలలో మరుపాక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో విజయం సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులకు గాను 81 మంది విద్యార్థులు విజయంతో 95% సాధించారు. అయితే వీరిలో కవగుంట గ్రామానికి చెందిన రేణం మౌనిక బైపీసీ గ్రూపులో 1000కి 971 మార్కు సంపాదించి కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ద్వితీయ స్థానంలో ఎంపీసీ గ్రూపులో జి. జోష్నా 1000 కు 970, తృతీయ స్థానంలో సీఈసీ గ్రూపులో 1000 కు 939 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 90 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు విజయం సాధించి 92 శాతం సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో ఎం. శ్రీలక్ష్మి 470కి గాను 440, మార్కులు, బైపిసి గ్రూపులో ఆర్. సుప్రియ 440కు 429, సీఈసీలో 500 కు గాను 459 మార్కులు విజయం సాధించారు. దీనిపట్ల పాఠశాల సిబ్బంది, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## లేఔట్ లలో నిర్మాణాలను సందర్శించిన హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** అనకాపల్లి మండలంలోని రోంగలివానిపాలెం, కుంద్రం, సంపతిపురం, గంగవరం తదితర హౌసింగ్ లేఔట్ లలో నిర్మాణాలను శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి.సూర్యారావు, అసిస్టెంట్ ఇంజనీర్స్ తో సందర్శించి రూరల్ అర్బన్ హౌసింగ్ నిర్మాణాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## విద్యుత్ స్తంబాన్ని ఢీ కొట్టిన కారు

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని దిబ్బడి గ్రామం కెబి రోడ్డులో శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. పాడేరు నుంచి బుచ్చయ్యపేట వైపు అతి వేగంగా వస్తున్న కారు దిబ్బడి చర్చ్ వద్ద విద్యుత్ స్తంబాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో కారు లో ప్రయాణిస్తున్న ఇద్దరి వ్యక్తులు కి గాయాలయ్యాయి. వేగంగా వచ్చి స్తంబాన్ని ఢీ కొట్టడం తో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. కారు బలంగా స్తంబాన్ని ఢీ కొట్టడం తో స్థభం విరిగి రోడ్డు మీద పడింది. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రి కి తరలించారు. స్తంభం రోడ్డు మీద ఉండడడం వలన కొంత సమయం వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## కష్టాలు ఎదురైనా ధర్మం తప్పని పాలకుడు శ్రీరాముడు

- మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి
- సుండ్రుపుట్టులో రాములవారికి పట్టు వస్త్రాల సమర్పణ



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** శ్రీరామనవమిని పురస్కరించుకొని మాజీ శాసనసభ్యులు టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి సీతారాముల వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పాడేరు మండలం సుండ్రుపుట్టులో వెలసిన సీతారాముల వారికి విశ్వబ్రాహ్మణులతో కలిసి ఈ వస్త్రాలను ఈశ్వరి సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివాసి ప్రజలపై సీతారాముల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించినట్లు ఈ సందర్భంగా ఈశ్వరి పేర్కొన్నారు. అనేక అవమానాలు, అజ్ఞాతవాసాలు, అష్ట కష్టాలు, అరణ్యవాసాలు తర్వాతే సీతారాముల వారికి మంచి రోజులు వచ్చాయని అందుకే శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఆమె పేర్కొన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని అవమానాలు ఎదుర్కొన్న ధర్మాన్ని ఎప్పుడూ శ్రీరామచంద్రుల వారు తప్పలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు దన్నేటి పలాస సురేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం, అన్నదానం - ప్రారంభించిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్ (విశాఖ సమాచారమ్):-** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని కాకినాడ రూరల్ ఏం ఎల్ ఎ పంతం నానాజీ పేర్కొన్నారు. రూరల్ మండలం భవాని కాస్టింగ్ సమీపంలో సేవరత్న అనపాల ఆంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రన్నీ శనివారం ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని భావించి గత 25 సంవత్సరాల నుండి చలివేంద్రం తో అన్నదానం, పేదలకు వస్త్రాల దానం చేయడం తదితర సేవ కార్యక్రమాలు ఆంజనేయులు రెడ్డి నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. చలివేంద్రం వల్ల ప్రయాణీకులు, బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమనే సేవా కార్యక్రమం చేపట్టడం మహోన్నతమైన విషయమని కొనియాడారు. అలాగే 365 రోజులు ప్రజలకు త్రాగునీరు అందించడం చిన్న విషయం ఏమి కాదని నేటి యువత ఆంజనేయులు రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు రావాలని నానాజీ ఆకాంక్షించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆంజనేయులు రెడ్డి సేవా చేస్తున్న సేవా కార్యక్రమాలు 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చలివేంద్రం తో పాటు శనివారం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆంజనేయులు రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమ్మానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరద శ్రీనివాసరావు, పి వి ఎస్ రెడ్డి, కండిపల్లి సతీష్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను ఎస్.సి. నిరుద్యోగ యువతకు 16.23 కోట్ల రూపాయల విలువ గల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకములు అమలు చేయుటకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ, కార్యనిర్వాహక సంచాలకులు, ఎం. సత్యపద్మ తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను ఎస్.సి. నిరుద్యోగ యువతకు రూ.16.23 కోట్ల రూపాయల విలువ గల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకములు అమలు చేయుటకు ఆమోదం తెలుపుతూ ఎపి- ఒబిఎంఎంఎస్ (AP-OBMMS) ద్వారా ఆన్లైన్ లో ( https://apobmms.apcfss.in ) 14.04.2025 నుండి 10.05.2025 వరకు అవకాశం కల్పించబడినదని తెలిపారు. ధరఖాస్తు చేయు అభ్యర్థుల వయస్సు 21 నుండి 50 సం.ల లోపు ఉండవలెనని, ధరఖాస్తు చేసుకొనువారికి ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రములు కలిగిఉండవలెనని, ట్రాన్స్ పోర్టు సెక్టార్ కి ధరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగియుండాలని తెలిపారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి 390 యూనిట్లకు గాను రూ.16.23 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అందులో 6.39 కోట్ల రూపాయలు సబ్సిడీగాను, బ్యాంకు లోను 9.03 కోట్లు, లబ్ధిదారుని వాటా రూ.0.81 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించడం జరిగినదని, ఇందులో కనిష్టం రూ.1.00 లక్ష నుండి గరిష్టంగా రూ.4.00 లక్షల వరకు సబ్సిడీ తో కూడిన ఐ ఎస్ బి సెక్టార్, ట్రాన్స్పోర్టు సెక్టార్ మరియు అగ్రికల్చర్ సెక్టార్ పథకములకు మంజూరు చేయటం జరిగినదని తెలిపారు. ఫ్లవర్ బొకే మేకింగ్, డెకరేషన్, వర్మి కంపోస్టింగ్, ఆర్గానిక్ మాన్యుర్, వెబ్సైట్ డెవలప్మెంట్, ఐ.టి. సర్వీసెస్, ఎల్ ఇ డి బల్బ్స్, ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్ రీఫిల్, ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్, అప్ సైక్లింగ్ బిజినెస్, మొబైల్ రిపేరింగ్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్, డిటర్జెంట్, మేకింగ్, ఫిష్ ఫార్మింగ్ (అగ్రికల్చర్), అడ్వెంచర్ టూరిజమ్ (ట్రెక్కింగ్, క్యాంపింగ్), మొబైల్ కార్ వాష్, సర్వీస్, బేకరీ, కన్ఫెక్షనరీ యూనిట్, బ్రిక్లీన్, ఫ్లై యాష్ బ్రిక్ ప్రొడక్షన్, సిల్క్ ప్రొడక్షన్, వాటర్ ప్యూరిఫికేషన్, వెల్డింగ్, ఫ్యాబ్రికేషన్ యూనిట్, జూట్ బ్యాగ్, ఈకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్, ఇన్సులేషన్, సోలార్ ప్యానల్ అసెంబ్లింగ్, ఇన్సులేషన్,కాయిర్ ప్రొడక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్ క్లినిక్,జెనరిక్ మెడికల్ షాప్, బ్యూటీ పార్లర్, మెడికల్ ల్యాబ్, EV బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్, పాసింజర్ ఆటో (3 వీలర్ - (ఇ-ఆటో)), పాసింజర్ ఆటో (4 వీలర్), ప్యాసింజర్ కార్స్ (4 వీలర్), గూడ్స్ ట్రక్, డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్ పర్పస్ (గ్రూప్ అక్టివిటీ) మొదలగు పథకములకు ఋణములు మంజూరుచేయబడునని తెలిపారు.

## వైయస్సార్ పాదయాత్ర నేటికి 22 ఏళ్ళు పూర్తి



**తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్):-** వైయస్సార్ పాదయాత్ర నేటికి 22 ఏళ్లు పూర్తయిందని తూర్పుగోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ గుర్తుచేశారు.

ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ 11 జిల్లాల్లో,68 రోజులు,640 గ్రామాలు, 1475 కిలోమీటర్లు, ఒక నాయకుడు కోసం, ఒక స్వర్ణ యుగం కోసం, ఒక భవిత కోసం ఆయన పాదయాత్ర చేసి చరిత్ర సృష్టించారన్నారు. ఒక ప్రక్క లక్షల గొంతులు కోట్ల గుండెచప్పుళ్లు, ఒక్కటే నినాదం వైయస్సార్ జిందాబాద్ అంటూ ప్రజలు ఈ పాదయాత్రలో మమేకమయ్యి. ఒక రాజకీయ నేతని జనహృదయనేతగా ఒక రాజకీయ బంధువుని ఆత్మబంధువుగా ప్రజలు తన పాదయాత్రకు సహకరించడం చూసి మండుటెండలో చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు ప్రజాప్రస్థానాన్ని వైయస్సార్ స్థాపించి పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ 108 ప్రవేశపెట్టారని, రైతులకు ఉచిత కరెంట్ అందించారని ఆ మహనీయునికి అభినందనలు తెలుపుకుంటూ తోట రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మనస్థాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఇంటర్ పరీక్షల ఫలితాలలో విఫలము అవ్వడంతో మనస్థాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భీమిలిలో చోటు చేసుకుంది.

భీమిలి జోన్ తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు కొండపేట ప్రాంతానికి చెందిన గుండు.చరణ్ తేజ (18) ఇంటర్మీడియట్ ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నాడు. మార్చి నెలలో రాసిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు ఈ నెల 12 వ తేది శనివారం విడుదల అయ్యాయి. ఆ పరీక్ష ఫలితాలలో చరణ్ ఫెయిల్ అవ్వడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు కొన ఊపిరితో ఉన్న యువకుడును దగ్గరలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

వైద్యులు పరీక్షించి తేజ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనా స్థలానికి చేరుకున్న భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఇంటర్ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన తురకలపూడి విద్యార్థి గంట్ల సాయికుమార్

### మట్టిలో మాణిక్యం సర్పంచ్ తనయుడు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని తురకలపూడి గ్రామానికి చెందిన గంట్ల సాయికుమార్ అనే విద్యార్థి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు లో అత్యధిక మార్కులు సాధించి మండలంలో (928 ) ప్రథమ స్థానం సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న తురకలపూడి మాజీ సర్పంచ్ గంట్ల అప్పలనాయుడు, దంపతులు ఆనందంతో తన కుమారున్ని అభినందించారు. దీంతో గ్రామంలో ఉన్న పెద్దలు అలాగే ప్రజలు ముఖ్యంగా యువత అంతా సాయిని అభినందించారు. పెద్దలు మాట్లాడుతూ మన సాయిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించాలని అభినందించారు.

### డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి కారణంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించబడదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఏప్రిల్ 14వ తేదిన డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సంధర్భంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినందున ఏప్రిల్ 14వ తేది సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్ తెలిపారు.

## ముఖ్యమంత్రికి ఎయిర్ పోర్టులో ఆత్మీయ వీడ్కోలు పలికిన అనకాపల్లి ఎం.పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు కడప జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. శుక్రవారం ఒంటిమిట్ట వేదికగా జరిగిన రాములువారి కళ్యాణ ఉత్సవమునుకు సతీసమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించు కార్యక్రమం లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం కడప విమానాశ్రయానికి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కాసేపు ముచ్చటించారు. మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత మరియు ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు ముఖ్యమంత్రి కి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## ప్రభుత్వ విధానాలు - రాజ్యాంగ -రిజర్వేషన్లు పై సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, విశాఖ రక్షణ రంగం విభాగం , డిఫె న్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి ఎల్ , ఎన్జీవో హోమ్ లో ప్రభుత్వ విధానాలు - రాజ్యాంగ -రిజర్వేషన్లు " పై సదస్సు జరిగింది .ముఖ్యఅతిథిగా స్టీల్ ప్లాంట్ మాజీ డీజీఎమ్ వి.తిరుపతిరావు హాజరయ్యారు. గౌరవ అతిధులుగా ప్రియా ఐఏఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.జి.ప్రియాంక. , సిహెచ్ శుభాకరరావు లు పాల్గొన్నారు పాల్గొన్నారు. డా.ప్రియాంక మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప దార్శనికుడు, ఆదర్శవాది , జీవితంలో అనేక రకాల వివక్షను ఎదుర్కొన్నారు బీ అయినప్పటికీ ఎదురు తిరిగి నిలబడి రాజ్యాంగాన్ని భారత సమాజానికి సరిపడే విధంగా రాశారన్నారు.

## జిల్లా న్యాయమూర్తి శ్రీ విద్యకు ఘనంగా వీడ్కోలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి పదో అదనపు జిల్లా జడ్జి శ్రీవిద్య కు బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. బదిలీపై కర్నూలు ఏసీబీ కోర్టు న్యాయమూర్తిగా ఆమె వెళ్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనకాపల్లి కోర్టులో పారదర్శకంగా న్యాయ సేవలు అందించిన ఘనత ను కొనియాడారు. కోర్టు ప్రాంగణ నిర్మాణానికి సంబంధించి విశేష కృషి చేశారన్నారు. జిల్లా జడ్జ్ శ్రీవిద్య మాట్లాడుతూ అనకాపల్లి కోర్టులో న్యాయవాదుల నుంచి కక్షిదారుల సమస్య పరిష్కారానికి మంచి సహకారం లభించిందన్నారు. సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ధర్మారావు,రామకృష్ణ, రమేష్ అసోసియేషన్ అధ్యక్షులు కుమార్, సెక్రటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సంగోడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర శివాలయంలో ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ఠ



**పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** పాడేరు మండలం,మినుములూరు పంచాయతీ, సంగోడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర శివాలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా డా!! వంపూరు గంగులయ్య కి గిరిజన సంప్రదాయాలతో, ఘన స్వాగతం పలికారు. డా!! వంపూరు గంగులయ్య మీడియాతో మాట్లాడుతూ బ్రమ్మ కుమారిస్ (ఓం శాంతి), గ్రామపెద్దల ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక హోమం,అనేక పూజలు నిర్వహించారని,వేద పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టింప చేశారు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమానికి నాకు ఆహ్వానించడం నా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నానన్నారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు అందరూ కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. సంగమేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా రాష్ట్ర ప్రజలపై గిరిజన ప్రాంత ప్రజలపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర స్వామి వారినీ మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, బ్రమ్మ కుమారిస్(ఓం శాంతి) సభ్యులు జనసేన పార్టీ మండల నాయకులు మాదేల.నాగేశ్వరరావు, మజ్జి సంతోష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య సమాచారమ్

## తెలుగుకు అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉందామా?

తెలుగు భాష మనకో గర్వకారణం. ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారు. భారత దేశంలో రెండవ అత్యధికంగా మాట్లాడే భాష (హిందీ తర్వాత), ప్రపంచవ్యాప్తంగా 5వ స్థానంలో నిలిచిన ప్రధాన భాష . కానీ మాతృ భాషకు తెలుగు రాష్ట్రాల్లోనే అన్యాయం జరుగుతుంటే, మౌనంగా ఉండడం పాపమే అవుతుంది. ఇటీవల హైదరాబాద్ నగరంలో విద్యా సంస్థల యాజమాన్యాలు 'తెలుగు భాషను రెండో భాషగా కూడా బోధించబోమని' ప్రకటించడం, తెలుగును తప్పనిసరి బోధనా భాషగా చేయవద్దంటూ తల్లిదండ్రులు చేపట్టిన ధర్నా ఆందోళన కలిగించే అంశమే. అంతర్జాతీయీకరణ పేరుతో, అంగ్లం, స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ లాంటి భాషల్ని నేర్పించి, మాతృభాషను పక్కనబెట్టడం అభివృద్ధి కాదు.. అది భాషా సంహారానికి నాంది అనే విషయం గ్రహించాలి.

**తెలుగు భాష వద్దా?**

హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులకు రెండో భాషగా తెలుగు బోధన అవసరం లేదని చెప్పింది. అంతేగాక ప్రభుత్వం తెలుగును తప్పనిసరిగా భోధించాలంటూ జీవో విడుదల చేస్తే.. తెలుగు భాషను తప్పని సరిగా చేయొద్దు.. తెలుగు బదులు ఇతర భాషలు నేర్చుకునేందుకు వీలు కల్పించాలంటూ విద్యార్థులు, తల్లిదండ్రులతో ధర్నా సైతం నిర్వహించింది. దీంతో రాష్ట్రంలో మాతృభాషను నిర్లక్ష్యం చేయడం ద్వారా పిల్లల భాషాభివృద్ధికి భంగం కలుగుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. 2001 నుండి మాతృభాషలో ప్రాథమిక విద్య అనే నినాదం కొనసాగుతున్నా, ప్రైవేట్ విద్యాసంస్థల్లో దీనికి విరుద్ధంగా చర్యలు కొనసాగుతున్నాయి.

**మూల భాష తప్పనిసరి కాదా?**

ఉమ్మడి ఏపీలో అధికార భాషగా తెలుగును ప్రకటించినా, అనేక ప్రైవేట్ స్కూల్స్‌లో తెలుగు బోధన అధోగతిలో ఉంది. అన్ని స్థాయిల్లో బోధించాలనే నిబంధనలు ఉన్నా, వాటి అమలు చాలా ప్రాథమిక స్థాయిలోనే జరుగుతోంది. కేంద్ర బోర్డు పాఠశాలలు, 'మూల భాష తప్పనిసరి కాదం'టూ కొన్ని మౌలిక నిబంధనలను తప్పుదారి పట్టిస్తున్నాయి. కేంద్ర స్థాయిలో విద్యా విధానాలు, మాతృ భాషల బోధనకు ప్రాధాన్యం ఇవ్వని విధంగా రూపుదిద్దుకోవడం, రాష్ట్ర స్థాయిలోనూ స్పష్టమైన అమలు మెకానిజం లేకపోవడం వల్ల తెలుగుకు చీకటి కోణం ఏర్పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరచుగా అధికార భాషపై మాట్లాడినా, ఆమోదించిన విద్యా సంస్థలపై నియంత్రణ లేదంటే, చర్యలు కనిపించడం లేదు. పిల్లలు తమ ప్రాంతీయ భాష నేర్చుకోవాల్సిన అవసరం ఉందనే స్పష్టమైన ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భారత రాజ్యాంగంలోని బేసిక్ ఎడ్యుకేషన్ హక్కు ప్రకారం, పిల్లలకు వారి భాషలో విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మాతృభాషలో ప్రాథమిక విద్య ఇచ్చినపుడే మానవ మేధస్సు పూర్తిగా వికసిస్తుంది. మాతృభాషను నేర్చుకునే హక్కు ఎవరిచ్చినది కాదు, పొందినది కాదు. అది జన్మసిద్ధమైన హక్కు..




**తెలుగు భాషపై గౌరవం చూపాలి**

ప్రాథమిక విద్యను తెలుగులో అందించాలి. మాతృ భాషను బోధించకపోవడం అనేది ఆ పిల్లల మేధస్సు అభివృద్ధికి అడ్డంకిగా మారుతుంది. ఇది నైతికంగా తప్పు, న్యాయపరంగా అపరాధం. పిల్లలు మొదట తమ మాతృభాషలో బోధన పొందితే అభివృద్ధి బాగా జరుగుతుంది. ఇంజనీరింగ్, మెడికల్, సైన్స్ పాఠ్యపుస్తకాలు తెలుగులో అందుబాటులో ఉండాలి. తెలుగు భాషను తప్పనిసరిగా బోధించాలి (ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలోనూ, తెలుగు భాషా అకాడమీని బలోపేతం చేయాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు తప్పనిసరి చేయాలి. తెలుగు రచయితలకు, కవులకు పురస్కారాలు, గౌరవాలు ఇవ్వాలి. తెలుగులో వెబ్‌సైట్లు, యాప్‌లు అభివృద్ధి చేయాలి. తెలుగు కోసం స్పెల్ చెకర్స్, ఈఆర్, టెక్స్ట్-టు-స్పీచ్ టూల్స్ అభివృద్ధి చేయాలి. ప్రతి యువతీ యువకుడు రోజూ కనీసం ఒకసారి తెలుగులో రాయడం, మాట్లాడడం సాధన చేయాలి. ఇంట్లో చిన్నారులతో తెలుగు మాట్లాడడం అలవాటు చేయాలి. పిల్లలకు తెలుగు కథలు చెప్పడం, పాటాలు చదవడం ప్రోత్సహించాలి. తమిళులు, మళయాళీలు, బెంగాలీలు తమ భాషపై చూపించే గౌరవం మనం కూడా చూపాలి. తెలుగు మాట్లాడటం వెరవకుండా, గర్వంగా, నిగర్విగా ఉండాలి.

తెలుగు భాషను చిన్నచూపు చూడటం అంటే మన అనువంశిక వారసత్వాన్ని తాకట్టు పెట్టడమే. కొంతమంది తల్లిదండ్రులు ఇంగ్లీష్ నేర్పించాలి, ప్రపంచ మార్కెట్లో ఆ స్థాయిలో ఉండాలంటే తెలుగు అడ్డంకి అవుతుంది అనే అభిప్రాయాలు కలిగి ఉన్నారు. ఇది అపోహ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విజ్ఞానవేత్తలు మాతృభాషలో విద్యనభ్యసించి, ఆపై ఇతర భాషల్లో ప్రావీణ్యం సాధించినవారే! రష్యా, చైనా, జపాన్, యూరప్‌లో ఇంగ్లండ్ తప్ప మిగతా దేశాల వారు శాస్త్ర సాంకేతిక రంగాలతో సహా అన్నీ తమ మాతృభాషల్లోనే బోధిస్తున్నారని మర్చిపోవద్దు. పిల్లల భవిష్యత్తు, సంస్కృతి, మాన వ విలువల పరిరక్షణ కోసం తెలుగు భాష బోధన తప్పనిసరి. విద్యా సంస్థలు తెలుగును పూర్తిగా తీసివేస్తున్న ఈ సందర్భం మనందరికీ మేల్కొలుపు. తెలుగు నేర్పించండి అనే డిమాండ్ కేవలం భావోద్వేగం కాదు. అది హక్కు. మన భాషపై ఎవరు ఎక్కడ అన్యాయం చేసినా సరే, "తెలుగు వద్దంటే ఊరుకోం" అనే సంకల్పంతో నిలదీయాలి. ప్రభుత్వమే కాక, సమాజం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి.

**డాక్టర్ బి. కేశవులు ఎండీ, సైకియాట్రీ,**
**చైర్మన్ తెలంగాణ మేధావుల సంఘం**

## మినీ కవితలు

**మేధావి**

అన్నీ తెలిసిన మేధావి
ఎంతో అణకువగా ఉన్నాడు
గ్రంథాలయంలో పుస్తకంలా..
ఏమీ తెలియని అజ్ఞాని
ఎగిరెగిరిపడుతున్నాడు
గాలిలో చిత్తుకాగితంలా..

**గెలుపు**

ఓటమిని విడిచిపెట్టక
నీతో పాటే తీసుకెళ్లు
అది గెలుపు శిఖరాలు చేరుస్తుంది.

**విలువైన మాట**

షయం లేని రచన
ఎన్ని పేజీలు రాసినా
అక్షరాల్లో మిగిలిపోతుంది
విలువైన మాట ఒకట్టైనా
హృదయంలో నిలిచిపోతుంది



– జి.వి.రమణారెడ్డి
(సీనియర్ పాత్రికేయులు)

## చరిత్రలో ఈ రోజు (ఏప్రిల్ 13)

**సంఘటనలు:**

1796 : భారతదేశం నుండి పంపిన ఏనుగు అమెరికా చేరినది. అంతవరకు అమెరికా వాళ్ళు ఏనుగును చూచి ఎరుగరు.

1919 :పంజాబ్ లోని జలియన్ వాలా బాగ్లో సమావేశమైన భారతీయ ఉద్యమ కారులపై జనరల్ డయ్యర్ కాల్పులు జరిపాడు. ఈ సంఘటలనలో సుమారు379 మంది మరణించారు. 1200 మంది గాయపడ్డారు.

**జననాలు:**

1743: థామస్ జెఫర్‌సన్, అమెరికా సంయుక్త రాష్ట్రాల మూడవ అధ్యక్షుడు.

1905: న్యాయపతి రాఘవరావు, రేడియో అన్నయ్య, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు.

1908: బుర్రా కమలాదేవి, ప్రాచీనాంధ్ర, ఆంగ్ల సాహిత్యాలతో పరిచయం ఉంది. ఆమె రచించిన ఛందోహంసి పోస్ట్ గ్రాడ్యేట్ స్టడీస్, ఉభయ బాషాప్రవీణ వారికి పాఠ్యగ్రంథంగా ఎన్నుకోబడిరది

1939: సీమస్ హీనీ, ఐరిష్ కవి, నాటక రచయిత, నోబెల్ బహుమతి గ్రహీత.

1914: విద్యా ప్రకాశానందగిరి స్వామి, ఆధ్యాత్మికవేత్త, శ్రీకాళహస్తిలోని శుక బ్రహ్మాశ్రమ స్థాపకులు, బహుభాషాకోవిదులు.

**మరణాలు:**

1999: షేక్ చిన మౌలానా, నాదస్వర విద్వాంసులు.

1999: దుద్దిల్ల శ్రీపాద రావు, శాసనసభ్యుడు, శాసనసభ స్పీకరు.

2005: పొందూరి వెంకట రమణారావు, మైక్రో బయాలజిస్టు.

2007: ధూళిపాళ సీతారామశాస్త్రి, రంగస్థల, సినిమా నటుడు.

2007: వాసిరెడ్డి సీతాదేవి, రచయిత్రి.

## సమీక్ష

## చీర కట్టుకు ఫిదా అయిపోయా!

పరికిణీ ఓణీలో కనిపించే అమ్మాయిలంటే ఎంతిష్టమో అంతకు రెట్టింపిష్టం చీరకట్టులో ముస్తాబైన మగువను చూడాలంటే.

చీర మాట స్ఫురణకు వచ్చినప్పుడల్లా ఎప్పుడో ఎక్కడో నేను రాసుకున్న కవితొకటి గుర్తుకొస్తోంటుంది....

"నువ్వు చీరలో వస్తుంటే
దారిపొడవునా
నిన్ను చూసిన వారందరూ
శిలలై నిల్చుండిపోయారు!

చీరను కట్టుకున్న సంతోషం
నీ ముఖంలో చూసాను!

నిన్ను కట్టుకున్న సంతోషం
చీరంతటా చూసాను!

ఇంకా ఎందరి హృదయాలను
లేలేత దూదిపింజలల్లే
మార్చబోతున్నావో కదూ
నీ చీరకట్టులోని అందమైన నవ్వుతో!!

చాలమ్మాయి, చాలిక,
ఇక లేదు నా దగ్గర కోల్పోయేందుకు
మరొక హృదయం....!!

నీ చూపులు
చీరందంతో పోటీ పడి
జరిపే నాటకానికి
కిందా మీదా అయిపోయేది
నా హృదయమేగా!!

అర క్షణంలో
పడిపోతాను చీరకట్టులో
నిన్ను చూసినప్పుడల్లా!!

ఎందుకిలా
అనుకుంటున్నానో తెలుసా నీకు
నన్ను నేను మరచి...?

నేను నాదేనని
అనుకున్న మనసుని
నీ చీరకట్టుతో
నీ వెంటే తీసుకుపోతున్నావు
అప్రమేయంగా!!

అంతెందుకు ఓమారడిగావు
గుర్తుందా




"ఈ చీర నాకు బాగుందాని?"
అప్పుడు నేనిలా అన్నాను...
"బాగుండటమేంటీ,
చీర కట్టులో మాత్రమే
నీ అందమంతా అందిస్తున్నావు నాకు" అని!

అవును, చీరకున్న శక్తి..ఆకర్షణ అలాంటిది!


శ్రీమతి జ్యోతి వలబోజు గారి ప్రేరణతో "సరదా శతకం"గా బ్నింగారు పాఠక లోకానికి అందించిన "చీర పజ్యాలు" మళ్ళీ చదివానిప్పుడు.

పరికిణీ మీద కవితలు రాసిన "పరికిణీ వాలా" తణికెళ్ళ భరణిగారు "చీరని ఉతికి ఆరేయకుండా, చీరని చిరాకు పడే వాళ్ళని ఉతికి, చీరకి కుచ్చిల్లు పెట్టిన బ్నింగారికి "త్రీ ఛీర్స్" అనడం పట్టుచీరకున్నంత అందంగా ఉంది.

బ్నింగారు మాటలతో మురిపిస్తారు. మరిపిస్తారు. ఓసారి ఆయనతో పరిచయమైతే మళ్ళీ మళ్ళీ ఆయన మాటలు వినడానికి మనసు ఉవ్విళ్ళూరుతుంటుందనడం అతిశయోక్తి కాదు.

తల్లావజల లలితాప్రసాద్ దగ్గర ఫోన్ నెంబర్ తీసుకున్న మరుక్షణమే బ్నింగారికి ఫోన్ చేసి అడ్రస్ అడిగి వారింటికి కలియడంతో మా మధ్య పరిచయం శ్రీకారం చుట్టుకుంది. అదిప్పటికీ హాయిగా ఆనందంగా కొనసాగుతోంది.

"చీరపజ్యాల" రచనా శతకానికి శతక లక్షణమైన "మకుటం" లేనందువల్ల దీనిని శతకమనలేమని, కనుకే



"సరదా శతకం"గా బ్నింగారు పద్యాల నడకను చదివి తరించవచ్చన్న డా. అక్కిరాజు సుందర రామకృష్ణగారి మాట అక్షరసత్యం.

"ఫెమినిస్టుని కాదుగానీ ఫెమిన్ ఇష్టున్ని అని చెప్పుకున్న బ్నింగారికి స్త్రీత్వం మీద విపరీతమైన ఇష్టమూ! గౌరవమూ!! చీరలంటే ఇష్టమున్న బ్నింగారు తమ ముందుకు అమ్మాయిలు మోడ్రన్ డ్రస్సులు వేసుకుని రావడానికి భయపడేలా మాత్రం నిక్కచ్చిగా చెప్పేస్తారు.

తన సరదా శతకంలో కొన్ని పద్యాలు పేలాయని, కొన్ని పెట్రేగాయని చెప్పినప్పటికీ చీరందంలోని సొగసుని చాటి చెప్పడానికి బ్నింగారి శైలితో, భావంతో ఏకీభవించని వారుండరు.

"బాపూ రమణల సినిమాల్
చూపెట్టును తెలుగుతనము జూమ్ షాట్లలో
ఆ పిక్చర్లో తరచుగ
ఓ పాటనొ సీనులోనొ ఒదుగున్ చీరే!" అంటూ
మొదలుపెట్టిన చీరపజ్యాల శతకాన్ని
"చీరలపై శతకాన్ని వెరెవ్వరు రాయలేదు వింతే కాదా
వారెవ్వా! నా బ్రైన్ లో
ఊరించే చీర మడతలున్నా యింకాన్" తో
ముగించారు..

ఇందులోని ప్రతి పద్యమూ చదివి అర్థం చేసుకోవడానికి శబ్దరత్నాకరమో శబ్దార్థ చంద్రికో లేక మరే నిఘంటువో అవసరం లేదు. అన్ని మాటలూ మన చుట్టూ మనతో




మనలో ఉన్నవే. కనుక వాటిని చదువుతున్న కొద్దీ చీరకట్టుకున్న ప్రాధాన్యం విదితమవుతుంది.

వారంరోజుల్లో ఈ చీర శతకాన్ని బ్నింగారు నేసిన సమయంలో రెండు సార్లు బ్నింగారిని కలిశాను. ఈ పుస్తకం ఇన్ సైడ్ కవర్లలో ఆయన వేసిన రెండు కార్టూన్లను వేస్తున్నప్పుడు ఎదుటే ఉన్నాను.

వాటిలో ఒకటి – "అరుస్తారెందుకు? నా కన్నా చీరలే మీకిష్టం కదా....కులకండి! అంటూ చీరల ట్రంకుపెట్టెలో ఉన్న భర్తతో భార్య చెప్తున్నటువంటి ఈ మాటలు బలే పేలాయి.

ఇక రెండో కార్టూనుకి "చీరలు కొనమని భార్యలు / ఊరకనే కోరబోరు – ఉందురు ఓర్పున్ / వారల అవసర మెరిగియు / మీరే తెచ్చివ్వ వలయు మేలగు నేస్తం" అంటూ అందించిన పద్యం మజాగా ఉంది.

ప్రతి పద్యంలోనూ బ్నింగారు పలికించిన భావం "చీరకట్టులో ముచ్చటగా, ముద్దుగా కనిపించే సొగసైన కన్యలా" ఉంది.

చీరలపై పుట్టిన సాహిత్యంలో, ముఖ్యంగా జానపద సాహిత్యంలో చీరందాలను ఎంతలా అభివర్ణించారో అందరికీ విదితమే.

"చుట్టూ చెంగావి చీర కట్టావే చిలకమ్మా" అని ఒకరంటే "కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి...." అని మరొక కవి మాట. అయితే ఇంకొక కవి "జ్యోతిలక్ష్మి చీర కట్టింది, చీరకే సిగ్గొచ్చింది...." అనడం ఎంత బాగుందో కదండీ.

చీరంటే మాటలా! కనుక చీర పజ్యాలనొక్కసారైనా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా స్త్రీలు చదివితే బాగుంటుందని నా మాట.

**– యామిజాల జగదీశ్**

# మీకు తెలుగు రాదా..?

## మాతృభాషపై అవగాహన పెంచుతున్న వైద్యుడు

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** ఆయన వయసు 72 ఏళ్లు. రోజూ ఉదయం విశాఖ బీచ్ రోడ్డులో వ్యాయామం చేస్తూ 'తెలుగు రాదా?' అంటూ ఎదుటి వారిని ప్రశ్నిస్తూ ముందుకు సాగుతుంటారు. తెలుగు మాధుర్యాన్ని అందరికీ విడమర్చి చెబుతుంటారు. కవితలు, పద్యాలు వల్లె వేస్తుంటారు. ఆయనే విశాఖకు చెందిన ప్రముఖ ఉదరకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ ఈదర పెద వీర్రాజు. ప్రస్తుత సమాజంలోని వైరుధ్యాలను, విభేదాలను కవితాత్మకంగా వివరిస్తూ, అనర్గళంగా తెలుగులో ఆయన మాట్లాడిన వీడియో ప్రస్తుతం వైరలవుతోంది. నిత్యం తీరిక లేకున్నా తెలుగు భాష ఏమైపోతుందనే ఆందోళనతో.. భాష గొప్పతనంపై అందరినీ అప్రమత్తం చేస్తున్నానని ఆయన చెబుతున్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామ సమీపంలోని వాకతిప్ప గ్రామానికి చెందిన పెద వీర్రాజు విశాఖ ఆంధ్ర వైద్య కళాశాలలో వైద్యశాస్త్రం చదివారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీలో డీఎం కోర్సు హైదరాబాద్‌లో పూర్తి చేసి, విశాఖ కేజీహెచ్‌లో ఉదరకోశ వ్యాధుల విభాగంలో సహ ఆచార్యునిగా చేరారు. తర్వాత అదే విభాగానికి అధిపతిగా సుదీర్ఘకాలం పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. ఇప్పుడు వైద్యసేవలతో పాటు, తెలుగుభాష విస్తృతి కోసం ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు.

**పిల్లలకు మాతృభాష చేరాలి**

"గత కొన్నేళ్ల నుంచి సమాజాన్ని గమనిస్తే ఆంగ్లభాషపై మోజు పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. 'మా వాడికి తెలుగు రాదంటూ' తల్లిదండ్రులు గర్వంగా చెబుతుంటే బాధేస్తోంది. తెలుగులోని కమ్మదనం, నన్నయ్య, తిక్కన పద్యాల్లోని మాధుర్యం, వేమన శతకంలోని నీతులు పిల్లలకు చేరడం లేదు. తెలుగు సాహిత్యాన్ని నేటితరం అందుకోలేకపోతోంది. ఇదే సమయంలో ఆంగ్లం పైనా పట్టు సాధించలేకపోతున్నారు. దీంతో రెంటికీ చెడ్డ రేవడిలా తయారవుతున్నారు. ఉదయం లేవగానే 'గుడ్ మార్నింగ్' అనో.. ఉగాది రోజు కూడా 'విష్ యూ హ్యాపీ ఉగాది' అనో అంటున్నారు. ఈ పరిస్థితి మారాలి. అందుకే 'మీకు తెలుగు రాదా' అని అందరినీ ప్రశ్నిస్తూ భాషపై అవగాహన కల్పిస్తున్నా. తెలుగు బోధనతో పాటు, నీతి పద్యాల సారాన్ని నేటితరానికి తెలియజేయాలి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

నేను ఇప్పటివరకు మూడు పుస్తకాలు రచించి (మరో సంకల్పం, కవితా స్రవంతి, శత కవితారరి) తెలుగు గొప్పతనాన్ని తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్నా. నన్నయ్య, పోతన, వేమన, గుర్రం జాషువా, దువ్వూరి రామిరెడ్డి, జంధ్యాల పాపయ్యశాస్త్రి పద్యాలను ఇటీవల ఏకధాటిగా చదివి వినిపించా. నా దగ్గరకు వచ్చే రోగులకు కవితలతో ప్రేరణ కల్పిస్తున్నా. మద్యపానం, ధూమపానం, ఊబకాయంతో కలిగే సమస్యలపై తేలికైన పదాలతో కవితల రూపంలో రోగులకు తెలియజేస్తున్నా. తెలుగు గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేయడమే నా లక్ష్యం" అని పెదవీర్రాజు తెలిపారు.



# Spoken English -25

10 English Expressions With The Word "CALL"

You know what it means to make a phone call. But what does it mean to call the shots, call someone's bluff, or call dibs? Today you'll learn 10 idioms and expressions with this word.

To be fluent in English, you need to be familiar with common idioms, these little phrases or expressions that can't be translated literally..

10 English Expressions with the Word - CALL

Ready to learn these 10 expressions with call? Let's get started.

#1 – CALL IT A DAY- చేసే పనిని ఆపు చేయడం

This expression means to stop doing something (especially working) because the work is complete or because no more progress is being made – you'll continue on the next day.

# "We've written 20 pages of the report. Let's call it a day."- మేము 20 పేజీల నివేదిక వ్రాసాము.ఇక ఆపు చేద్దాం!

#2 – CALL IT QUITS- ????????? ??? ?????

A similar expression is "call it quits" which means to stop doing something, usually more permanently.

?= "He used to play professional volleyball, but after a serious knee injury he had to call it quits."- అతను వాలీ బాల్ ను ఆడేవాడు. అయితే మోకాలికి గాయం అవ్వడం వలన శాశ్వతంగా మానివేసాడు.

Sometimes it's used for the end of a partnership or romantic relationship:

?= "John and Sarah couldn't agree on whether or not to have children, so they called it quits and went their separate ways."- జాన్ మరియు శారాలు పిల్లలు కావాలా వద్దా అన్న విషయం మీద అంగీకారానికి రాకపోవడం వలన విడిపోయి వారికి నచ్చిన మార్గాల్లో వెళ్ళిపోయారు.

#3 – CALL THE SHOTS- బాస్ గా వుండుట, ముఖ్యమైన నిర్ణయాలు చేయుట.

(The expression "call the shots" means to be in charge, to be the boss, to make the important decisions.)

?= "Sorry, I can't give you approval for this part of the project. You should talk to Diana, she's the one calling the shots."- సారీ, ఈ ప్రాజెక్టు ను నేను ఆమోదించలేను. నీవు దయానాతో మాట్లాడు.నిర్ణయం చేసేది ఆమె ఒక్కతే.

It comes from the sports of pool (billiards) and target shooting, where skilled players say exactly where they are going to put the ball or bullet before they shoot.

#4 – CALL SOMEONE'S BLUFF- నిజమో,అబద్ధమో నిరూపించుట.

To call someone's bluff is to make someone prove something, because you believe they are lying. For example, if your friend is bragging that he has $100,000 in his bank account, asking to see his bank statement would be "calling his bluff" – you're challenging him to prove that what he is saying is true.

This expression comes from poker, in which a player can stay in the game by pretending that he has better cards than he really does. When you make someone show their cards to reveal the real situation, you are "calling their bluff."

#5 – WAKE-UP CALL- అప్రమత్తం చేయుట, హెచ్చరిక.

"A wake-up call" is a sign or signal that alerts you to danger, or to a bigger problem:

"The fatal car accident ?= last week was a wake-up call for teenagers regarding the dangers of texting while driving."- గతవారం జరిగిన ఏక్సిడెంట్ డ్రైవింగ్ చేస్తూ మెసేజ్ లు చేస్తున్న యువతకు హెచ్చరిక.

(This expression comes from the practice of staying at a hotel and asking the receptionist to call your room at a specific time to wake you up. Most of us don't do this anymore since we have alarm clocks and cell phones! So the idiom is just used for something that alerts you to danger.)

#6 – A CLOSE CALL- కొద్దిపాటి తేడా

This expression has two meanings:

In a sports game or competition, if the difference between the winner and the others is (or will be) very small:

"Currently, 49% of voters support Smith and 51% support Jones. This election is going to be a close call."- ప్రస్తుతానికి 49%ఓటర్లు స్మిత్ ను బలపరుస్తుంటే, 51 % జోన్స్ ను సమర్థిస్తున్నారు.కొద్దిపాటి తేడాతో ఎన్నికలు జరుగనున్నాయి.

When something bad almost happened, but didn't happen:

?= "It was a very close call – the firemen pulled her out of the burning car just a few minutes before it exploded."- కాలిపోతున్న కారు పేలుపోవడానికి సిద్ధంగా వున్న కొన్ని నిమిషాల ముందు ఫైర్ మెన్ ఆమెను కారులో నుంచి బయటకు తీసాడు.

#7 – GOOD CALL- మంచి నిర్ణయం, మంచి ఆలోచన

A good call is a good decision or good idea. ?=™When it's a hot day and one of your friends suggests getting ice cream, you could say "Good call!" because it's a good idea.= ఎండ ఎక్కువుగా వున్న రోజున మీ స్నేహితుడు ఐస్ క్రీం తీసుకోమన్నాడనుకోండి, ఇది మంచి ఆలోచన కాబట్టి నీవు ఇది మంచి నిర్ణయం (Good call) అని అంటావు.

(Or you're going to an interview, and you decide to leave home earlier than necessary – and then you get delayed because of bad traffic, but because you left early, you still get to the interview on time. You could say "It was a good call to leave a little early" because it was a good decision.)

#8 – CALL DIBS / CALL SHOT GUN- సరిపెట్టు కొనుట/దూసుకు పోవుట.

Call dibs is an informal way to claim something for yourself verbally. If there's just one slice of pizza left over from last night, you might say to your roommates, "I call dibs on the last piece of pizza!" in order to claim or reserve it for yourself.

One specific form of this is to call shot gun, which means to claim the front seat of the car next to the driver. So if you and three other people are going in a car and you want to ride in front (but not drive), you'd say "I call shotgun." These are slang terms, very informal.

#9 – CAT CALL- అమ్మాయిలు పై చెడు కామెంట్లు చేయడం.

The verb cat call is when someone (typically a man) makes comments or whistles to a woman passing by, to show sexual interest.

?= "Every time she walks by that corner, she gets catcalled by the guys waiting for the bus."- మలుపు గుండా ఆమె వెళ్తున్న ప్రతీ సారీ, బస్ కోసం నిలబడి వున్న కుర్రాళ్ళు ఆమెను రకరకాల పిలుపుతో ఆమెను ఏడిపిస్తుంటారు.

#10 – LAST CALL- ఆఖరి అవకాశం, చివరి పిలుపు

Last call is the last chance to do something or get something. At an airport, you might hear an announcement like "Last call for flight 128," meaning it's the last chance to get on the plane before it leaves.

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**
**(Visakha Samacharam)**

# విద్యార్థులు లక్ష్య సాధన కోసం దిశా నిర్దేశం చేసుకోవాలి

## ప్రముఖ వైద్యులు డిడి నాయుడు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** విద్యార్థులు లక్ష్య సాధన కోసం దిశా నిర్దేశం చే సుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ డి డి నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దనున్న రెప్లికాన్ ఐఐటి నీట్ అకాడమీ లో ఆయన విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంలో ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని అధిగమించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. జయాపజయాలకు అతీతంగా విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు.టెనజింగ్ నార్వే, హిల్లరీ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి పలుమార్లు విఫలమయ్యారన్నారు. అయినప్పటికీ తన ప్రయత్నాన్ని ఆపకుండా విజయాన్ని సాధించారన్నారు. అలాగే మోక్షగుండం విశ్వేశ్వరయ్య, వంటి ప్రముఖులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. విద్యార్థులు టీవీ సెల్ ఫోన్లు వంటి వాటికి దూరంగా ఉండాలని పుస్తక పఠనం చేయడం ద్వారా విషయపరిజ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని పొందుతారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అకాడమీ ఫౌండర్ డి పి ఎస్ రామకృష్ణ, డైరెక్టర్ డి శివ నాయుడు డాక్టర్ డి డి నాయుడు ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జీ వెంకటరమణమూర్తి, ఆర్ రమణ, ఏ పవన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీపై భూమాన చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు

## టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి గోశాలలో 100 ఆవులు మృతి చెందాయనీ దుష్ప్రచారం చేస్తూ, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్ర పన్నుతున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు కరుణాకర్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. కరుణాకర రెడ్డి చైర్మన్ గా రెండు పర్యాయాలు చేశారని, ఒక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, మరో పర్యాయం వైసిపి హయాంలో నియమితులైన తర్వాత అవినీతి అక్రమాలు, అన్యమతస్తులను ప్రోత్సహించడం, సేవా టికెట్లు కుంభకోణం, బ్రేక్ దర్శనం టికెట్లు, టీటీడీ నిధులను మళ్లించి తన కుమారుడు చైర్మన్ గా ఉన్న తుడా కు కేటాయించడం, బాగున్న దేవాలయాలకు మరమ్మతుల పేరుతో కోట్లాది నిధులు కేటాయించి అవినీతికి పాల్పడిన వ్యక్తి అని అన్నారు. సహజంగా వైసిపి పార్టీ అంటే అబద్దాల పార్టీ దానిలో నుంచి వచ్చిన వ్యక్తికి మంచి మాటలు రావని, దురాలోచనతో దుర్బుద్ధితో తప్పుడు ప్రచారాలతో హిందువులు మనోభావాలు దెబ్బతీసే విధంగా కరుణాకర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తాతయ్య బాబు అన్నారు. గోశాలలో 2668 ఆవులకు జియో ట్యాగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నారని, గోశాలలో దాతలు ఆవులు ఇచ్చిన వెంటనే దాన్ని రికార్డ్ చేసి, జియో ట్యాగ్ అమర్చి గోవుల పోషణ అధికారులు పర్యవేక్షణలో జరుగుతుందని, నిరంతర ప్రక్రియలో భాగమేనని, ఏ ఆవుకైనా అనారోగ్య పరిస్థితులు ఉన్న దాన్ని రికార్డ్ చేస్తారని, చనిపోయినట్లయితే టీటీడీ ప్రకటన చేస్తుందని, అలాగే భక్తులు, సేవకులు రోజు సందర్శన చేస్తారని, అక్కడ జరుగుతున్న విషయాలపై సంతృప్తి వ్యక్తపరుస్తున్నారని, ఏదీ లేకుండా, కావాలనే కరుణాకర్ రెడ్డి జగన్ రెడ్డి ఆదేశాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి గత పది నెలల నుండి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని కరుణాకర్ రెడ్డి పై తాతయ్య బాబు మండిపడ్డారు. గోవులపై తనకు మమకారం ఉందని, భక్తులను ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి నీచ నికృష్ట పనులు వైసీపీకి సాధ్యమని ముఖ్యంగా కరుణాకర్ రెడ్డి ఆరితేరిపోయి ఉన్నారని ఇతని చర్యలను పోలీస్ అధికారులు గమనించాలని, అలాగే టిటిడి అధికారులు కేసుల నమోద చేయాలని తాతీయ్య బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పాల్గొన్నారు.

# పరవాడలో అంబేద్కర్ విగ్రహానికి స్థలం మంజూరు కొరకు ..ఎమ్మెల్యేకు వినతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో డా!బిఆర్.అంబేద్కర్,జ్యోతి బా పూలే , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు స్థలం మంజూరు చేయాలని కోరుతూ స్థానిక పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుకు వినతిపత్రం అందజేసిన పరవాడ మండలం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు ఈ మేరకు శుక్రవారం పరవాడ జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ను,పరవాడ మండలం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి రాజు ఆధ్వర్యంలో దళిత నాయకులందరూ మర్యాద పూర్వకంగా కలిసి పరవాడ మండల కేంద్రంలో దళితులకు ప్రత్యేకంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని కోరారు పరవాడ మండలంలో గల ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతి యువకులందరికి ఎన్టీపిసి మరియు ఫార్మసిటీ పరిశ్రమలలో ఉద్యోగ ఉపాధి కల్పించాలని మండలంలో గల దళిత గ్రామాల్లో మౌలిక సదుపాయములు (డ్రైనేజ్, రోడ్స్, స్ట్రీట్ లైట్స్,సామాజిక భవనాలు మెదలగు వాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన నిధులను దళిత గ్రామాల్లోనే అభివృద్ధికి ఖర్చు చేయాలని పరవాడ మండలంలో దళిత కుటుంబాలకు కేటాయించిన ప్రభుత్వ భూములు వేరే వ్యక్తుల స్వాధీనంలో ఉన్నాయి.దళితులకు కేటాయించిన భూములు వారికే ఇప్పించాలని కోరారు పరవాడలో ఉన్న దళిత కుటుంబాలకి కేటాయించిన డీ ఫారమ్ భూములు పాసుపుస్తకాలు మరియు పట్టాలు ఉన్న భూములను గత ప్రభుత్వం రీసర్వే చేసి 22ఎలో యాక్ట్ లో పెట్టడం జరిగింది. కావున స్థానిక శాసనసభ్యులు మా యందు దయుంచి దళితులకు చెందిన భూములు 22ఎ నుంచి తొలగించి దళితులకు న్యాయం చేయాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ను,పరవాడ మండలం దళిత నాయుకులు కోరారు ఈ కార్యక్రమంలో ఎండి రాజు, ఈరుగుల లక్ష్మీప్రసాద్, శివలంక నరసింగరావు,కణితి చిన సోమేశ్వరరావు,సమ్మంగి సోమేశ్వరరావు, ఎన్వీ సోమరాజు,జె.ప్రేమ్ కుమార్, ఈతపాక అప్పలరాజు, ఈతలపాక నూకరాజు,జె.మధు తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి మీ దాంపత్య జీవితం ఆదర్శం కావాలి ...!

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):–** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి జోన్ 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ దంపతులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 35వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. విశాఖపట్నం ఎంపీపిలో గంటా నూకరాజు దంపతులకు శాలువా కప్పి మొక్కను బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. మీ దాంపత్యం నూరేళ్ల ఈ మొక్కలా పచ్చగా ఉండాలని ఆశీర్వదించారు. మీ దాంపత్య జీవితం నేటి తరానికి ఆదర్శంగా ఉండాలని, ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొంది మీరనుకున్న లక్ష్య సాధనలో అజేయంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఇరువురు దంపతులకు గంటా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ దంపతులు ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు. మా ప్రియతమ నాయకులు, మాకు రాజకీయాల్లో ఎంతో ఆదర్శంగా ఉండే మా నియోజకవర్గం శాసనసభ్యుల యొక్క శుభాకాంక్షలు మాకు ఎంతో ధైర్యాన్ని, నమ్మకాన్ని ఇచ్చాయని అన్నారు. గంటా సార్ కి మా దంపతుల తరపున కృతజ్ఞతలు అని అన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, (విశాఖ సమాచారమ్):–** అనపర్తి మండలం కుతుకులూరు లో శంఖుచక్రధర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర వాటర్ ప్లాంట్ వారు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారిల కొరకు ఇలాంటి చలివేంద్రంలో ఏర్పాటు చేయడం మంచిదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమ తులసి, తబలంపూడి సూర్రెడ్డి, కర్రీ చిన్నారెడ్డి, తిరుమలరెడ్డి అనపర్తి మండలం నాయకులు, కుతుకులూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో 111 ఉద్యోగాలు




యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మే 1వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు-ఖాళీలు**

1. సిస్టం అనలిస్ట్: 01
2. డిప్యూటీ కంట్రోలర్: 18
3. అసిస్టెంట్ ఇంజినీర్: 01
4. అసిస్టెంట్ ఇంజినీర్(నావల్ క్వాలిటీ అస్యూరెన్స్ ఎలక్ట్రికల్): 07
5. అసిస్టెంట్ ఇంజినీర్(నావల్ క్వాలిటీ అస్యూరెన్స్ మెకానికల్): 01
6. జాయింట్ అసిస్టెంట్ డైరెక్టర్: 13
7. అసిస్టెంట్ లెజిస్లేటివ్ కౌన్సిల్(హిందీ బ్రాంచ్): 04
8. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్: 66

మొత్తం ఖాళీల సంఖ్య: 111

**సిపెట్‌లో టీచింగ్ ఖాళీలు**

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, డిగ్రీ(కెమికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్), బీటెక్ లేదా బీఎస్సీ(ఇంజినీరింగ్), ఎల్ఎల్‌బీలో ఉత్తీర్ణతతో పాటు, పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులకు జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 30 - 40 ఏళ్లు, అసిస్టెంట్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు 40 - 45 ఏళ్లు, జాయింట్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు 30 - 35 ఏళ్లు, అసిస్టెంట్ ఇంజినీర్(మెకానికల్)కు 30 ఏళ్లు, అసిస్టెంట్ ఇంజినీర్(ఎలక్ట్రికల్)కు 30 - 35 ఏళ్లు, అసిస్టెంట్ ఇంజినీర్(కెమికల్)కు 30 ఏళ్లు, డిప్యూటీ కంట్రోలర్‌కు 35 - 45 ఏళ్లు, సిస్టం అనలిస్ట్‌కు 35 ఏళ్లు.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు ప్రారంభ తేదీ:** 2025 ఏప్రిల్ 12.

**దరఖాస్తు చివరి తేదీ:** 2025 మే 1.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా.

## సిపెట్‌లో టీచింగ్ ఖాళీలు




చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్) ఒప్పంద ప్రాతిపదికన కింది టీచింగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తు కోరుతోంది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు- ఖాళీలు:**

1. అసోసియేట్ ప్రొఫెసర్ (మ్యానుఫాక్చరింగ్ ఇంజినీరింగ్)- 01
2. అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెటీరియల్ సైన్స్)- 01
3. అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెటీరియల్ సైన్స్/ ఫిజిక్స్)- 01
4. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కంప్యూటర్ సైన్స్)- 01
5. అసిస్టెంట్ ప్రొఫెసర్ (మ్యాథమెటిక్స్)- 01
6. అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఇంగ్లిష్)- 01
7. ప్లేస్‌మెంట్ కన్సల్టెంట్- 01

మొత్తం పోస్టుల సంఖ్య: 07

అర్హత: బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు నెట్/ స్లెట్/ సెట్ స్కోరుతో పాటు పని అనుభవం ఉండాలి.

HAL: హెచ్ఏఎల్ లో 98 టెక్నీషియన్ పోస్టులు

**జీతం:** అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు రూ.46,400 అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.35,000- రూ.40,000బీ ప్లేస్‌మెంట్ కన్సల్టెంట్‌కు రూ.40,000.

వయోపరిమితి: 65 ఏళ్లు మించకూడదు.

దరఖాస్తు చివరి తేదీ: 28-04-2025.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

## బీఐఎస్‌లో యంగ్ ప్రొఫెషనల్స్ ఉద్యోగాలు




న్యూఢిల్లీలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్.. ఒప్పంద ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టులు- ఖాళీలు:**

యంగ్ ప్రొఫెషనల్స్ (మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ డిపార్ట్‌మెంట్)- 03

**అర్హత:** 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్/ ఎంబీఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**జీతం:** నెలకు రూ.70,000.

DCHS- Eluru: డీసీహెచ్ఎస్, ఏలూరులో 31 ఖాళీలు

**వయోపరిమితి:** 18.04.2025 నాటికి 35 ఏళ్లు మించకూడదు.

**ఎంపిక విధానం:** విద్యార్హతలు, ఉద్యోగానుభవం, రాత పరీక్ష, టెక్నికల్ పరిజ్ఞానం, షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: 18.04.2025.

## శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం



చోడవరం, (విశాఖ సమాచారమ్):- శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆదేశాల మేరకు పోషణ పక్వాడ కార్యక్రమాలో ఏప్రిల్ 8 నుంచి 22 వరకు నెరవేస్తున్నట్లు సంబంధిత సెక్టార్ సూపర్వైజర్లు శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు చోడవరం పట్టణం నరసయ్య పేట అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతి నిర్ధారణించినప్పటికీ బిడ్డ పొట్టి రెండు సంవత్సరాలు తింటే వరకు వెయ్యి రోజులు పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు సిడిపిఓ పుష్ప దేవి ఆదేశాల మేరకు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పక్వాడ పోషణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే కౌమార దశలో ఉన్న గర్భిణీలు పాలిచ్చే తల్లులు పోషకాహార లోపాలు తగ్గించడానికి ఆరోగ్యంగా మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లలు జీవితంలోవెయ్యి రోజులు దృష్టి సారించి పిల్లల అభివృద్ధి కీలకమని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాలు 15 రోజులు పాటు ఏప్రిల్ 8 నుంచి 22వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలందరి కుటుంబ సభ్యులకు పిల్లల ఆహార ఆరోగ్య అలవాట్లు ఉండే పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గురించి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కె. వెంకటలక్ష్మి గర్భిణీలు బాలింతలు లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):- స్థానిక ఒకటవ వార్డు, జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారతీయ ఇంజినీరింగ్ దిగ్గజం, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ సోవియట్ యూనియన్ కు చెందిన వ్యోమగామి యూరీ గగారిన్ 1961 ఏప్రిల్ 12 న, వోస్టోక్ 1 అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్టమొదటి మానవుడిగా చరిత్రపుటలకెక్కారని ఈ యాత్రలో ఆయన భూమి చుట్టూ ఒకసారి ప్రదక్షిణ చేసి, 108 నిమిషాల పాటు అంతరిక్షంలో గడిపారని ఈ చారిత్రాత్మక సంఘటనను పురస్కరించుకొని మొదటి మానవ అంతరిక్ష ప్రయాణాన్ని స్మరించుకుంటూ 2011లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతరిక్ష పరిశోధనలో మానవాళి యొక్క ఉమ్మడి ఆసక్తిని నొక్కి చెబుతూ, ఏప్రిల్ 12వ తేదీని "అంతర్జాతీయ మానవ అంతరిక్ష విమాన దినోత్సవంగా' ప్రకటించిందని అంతర్జాతీయ మానవ అంతరిక్ష విమాన దినోత్సవం మానవజాతికి అంతరిక్ష యుగం ప్రారంభాన్ని గుర్తుచేసుకుంటుందని నేటి ప్రపంచంలో అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతికత యొక్క ముఖ్యమైన సహకారాన్ని పునరుద్ఘాటిస్తుందని శాంతియుత ప్రయోజనాల కోసం బాహ్య అంతరిక్షాన్ని అన్వేషించడానికి మరియు నిర్వహించడానికి ఆకాంక్షలను ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయుడు నరహరిశెట్టి రమేష్ మాట్లాడుతూ 2011, ఏప్రిల్ 11న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 65వ సెషన్‌లో ఈ దినోత్సవం ప్రకటించబడిందని తెలియజేశారు.

## గజ్జరంలో అంబేద్కర్, పూలే జయంతుల వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం





తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతుల సందర్భంగా అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ కి జిల్లా స్థాయి నుంచి ప్లేయర్స్ ఆహ్వానించడం జరిగింది.

అంబేద్కర్ ఆశయాలను ప్రోత్సహించాలి. యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా వారి దృష్టి కేంద్రీకరిస్తే మనిషి ఉన్నతమైన స్థితిలోకి వెళతారనే ఉద్దేశంతో ఈ గేమ్స్ ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

వచ్చిన టీమ్స్ కి అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని మొన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతికి వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు మళ్ళీ అంబేద్కర్, పూలే జయంతుల సందర్భంగా మరోసారి ఆటను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

యువతకు యూత్ వారికి అన్నివేళలా సపోర్ట్ గా ఉంటామని సర్పంచ్ తెలియజేశారు

ఈ టోర్నమెంట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఏ విధమైన మనస్పర్ధలు లేకుండా ఈ ఆటను చక్కగా ఆడి విజేతలు కావాలని, ఎంపైర్స్ దే తుది నిర్ణయమని వివాదాస్పదమైన గొడవలు జరగకుండా శాంతియుతంగా జరగాలని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వాలీబాల్ టోర్నమెంట్ కండక్ట్ చేయడం జరిగిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి రాంబాబు, ఎల్లిన శ్రీను రిబ్బన్ కట్ చేస్తూ, ఆర్గనైజషన్ బట్టు కిరణ్ బాబు టోర్నమెంట్ను ప్రారంభించారు వీరితో పాటు %ఎజ్ష% చిక్కాల మహేష్ కూడా ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి నాసిరకం సరుకులు పంపిస్తే తిప్పి పంపండి

### మండల అధికార బృందం



అనపర్తి, (విశాఖ సమాచారమ్):- ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతోఅమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించినాసిరకం సరుకులు పంపిన వాటిని తిరిగి ఆయా ఏజెన్సీలకు పంపించాలని అనపర్తి మండల అధికారుల బృందం మధ్యాహ్న భోజన తయారీ దారులైన బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ య జమాన్యాన్ని ఆదేశించింది. బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ పాలమూరు వారి ద్వారా సరఫరా చేయబడుతున్న మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను, నాణ్యత లోపించిన గుడ్లను విద్యార్థులకు భోజనాలలో పంపిణీ చేయుచున్నారని నల్లమిల్లి మూలారెడ్డి జడ్పిహెచ్ఎస్ రామవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ ఫిర్యాదు చేసిన కారణంగా అధికారుల బృందం పాలమూరులోని బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన వంటశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనపర్తి మండల అధికారులు ఎమ్మార్వోఅనిల్ కుమార్, ఎంపీడీవో ఎమ్. రామకృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డిలు మేనేజర్ నాగిరెడ్డి తోవంటశాల విషయాలను, పదార్థాల తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం లో ఉపయోగించే సరుకులనుకోడిగుడ్లను పరిశీలించి ట్రస్ట్ నిర్వాహకులైన నాగిరెడ్డి పై అంశం పైవివరణ కోరగా ట్రస్ట్ కు మోహన బాలాజీ పౌల్ట్రీ ఉండ్రాజువరంనుంచి కోడిగుడ్లు సరఫరా కాపాడుతున్నాయని, ప్రతిరోజు తాముఉపయోగించే నాలుగు వేల కోడిగుడ్లలో దాదాపుగా 300 నుంచి350 వరకు గుడ్లు చాలా తక్కువ నాణ్యత కలిగి ఉంటున్నాయి అన్నారు. తాము ఏమీ చేయలేని పరిస్థితుల్లో అవే కోడిగుడ్లువిద్యార్థులకుసరఫరాచేయబడుతుందన్నారు. పరిశీలన కమిటీసభ్యులు ట్రస్ట్ వారి నుండి వివరంగా తీసుకుని పై సమాచారమును జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం సరఫరాలో మెనూ లో ఎటువంటి నాణ్యతతగ్గకుండా విద్యార్థులకు సరఫరా చేయాలని, ట్రస్ట్ వారికి సరఫరాకాబడిన నాణ్యత లోపించిన వస్తువులు సరఫరా చేస్తే ఆ వస్తువులనుతిరిగి ఆయా ఏజెన్సీ వారికి పంపించి విషయాన్ని వెంటనే మండల అధికారులు వారికి తెలియజేయాలని అధికారులు ఆదేశించారు. నాణ్యత లోపించిన భోజనాలను సరఫరా చేస్తున్న ఏజెన్సీ పైన, ట్రస్ట్ పైన తగు చర్యలు తీసుకుంటామని అధికారులు బృందం బుద్ధవరపు చారిటబుల్ యాజమాన్యాన్ని హెచ్చరించారు.


## గోవాడ చక్కెర కర్మాగారంలో ముగిసిన గానుగాట

### భారీగా తగ్గిన క్రసింగ్ ఉత్పత్తి,తగ్గిన పంచదార రికవరీ



చోడవరం, (విశాఖ సమాచారమ్):- గోవాడ చక్కెర కర్మాగారంలో 2024 - 2025 సంవత్సరాలు సీజన్ కు సంబంధించి 21.1.2025 క్రషింగ్ ప్రారంభించడం జరిగిందని 11.4.2025శుక్రవారం ఉదయం 8 గంటలకు గానుగట ముగిసిందిదని ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి. సన్యాసినాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది క్రాసింగ్ ఒక లక్ష 8వేల 758 టన్నులు క్రాసింగ్ ఉత్పత్తి చేశామని క్రషింగ్ పని దినాలు 80 రోజులు కొనసాగించామని పంచదార దిగబడి 52 వేల ఎనిమిది వందల అరవై బస్తాలు ఉత్పత్తి చేయగలమని వెల్లడించారు.అయితే ఈ ఏడాది క్రషింగ్ సెక్షన్ లో విభాగాలలో అనేక సాంకేతిక లోపాలతో ఒడిదుడుకులతో అధిగమించి రైతుకు ఉన్నంత చెరుకును పూర్తిస్థాయిలో క్రషింగ్ చేయగలిగామని పేర్కొన్నారు.ముఖ్యంగా తర్బన్ ఎలక్ట్రికల్ సమస్యల మరియు బాయిలర్ సమస్యల అవాంతరాలతో అధిగమించి కొనసాగించామని రైతులకు ఈ సీజన్ కి క్రషింగ్ సంబంధించిన పేమెంట్లు 21.1.2025 నుండి 4.2.2025 వరకు 15 రోజులు పేమెంట్లు ఐదు కోట్ల 85 లక్షల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేస్తామన్నారు.ఏడాది కో జనరేషన్ ద్వారా ఏపీ ట్రాన్స్కో కు కేవలం 58 వేల 100 యూనిట్లు సరఫరా చేయగలిగామన్నారు చక్కెర కర్మకారంలో గత ఏడాది మొలసిస్ 749 టన్నులు నిల్వ ఉందన్నారు ఈ ఏడాది కొత్తగా ఐదు టన్నులు సుమారు నిల్వ చేసామన్నారు పంచదార ఇంకా ప్రోసాస్ లో ఉందని మరో ఐదు వందలు నుంచి వేయి బ్యాగులు ఉత్పత్తి చేస్తామన్నారు ఈ ఏడాది క్రాసింగ్ సహకరించిన ప్రజా ప్రతినిధులకు, రైతులకు, కార్మికులకు,జర్నలిస్టు మిత్రులకు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి సన్యాసినాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన సిద్దు



తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- తాళ్ల పూడి మండలం బల్లి పాడు గ్రామానికి చెందిన చదలవాడ సిద్దు ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించాడు. తండ్రి చదలవాడ సురేష్ ఒక సాధారణ ఆటో డ్రైవర్, తల్లి దయామణి గృహిణి. వీళ్ళది ఒక సాధారణ కుటుంబం. ఇంటర్ ఫలితాలలో 960 మార్కులు సాధించడంతో కుటుంబీకులు, తోటి విద్యార్థులు ఆనందంగా ఉన్నారు. చదలవాడ సిద్దు మరింత ఉన్నతమైన విద్యను అభ్యసించి ముందుకు సాగుతాడని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు సనాతన క్షాత్రం ఆధ్యాత్మిక కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాలలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నెల రోజుల ఉత్సవాలలో భాగంగా ఈనెల 13న సాయంత్రం 5 గంటల నుండి "సనాతన క్షాత్రం" అనే ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ సేవకులు కాండ్రేగుల శ్రీరామ్ తెలిపారు ఈ కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను మాజీ మంత్రి,శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతులు మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి గా డాక్టర్ఎల్. వి. గంగాధర శాస్త్రి, సంతోష్ కుమార్ ఘనపాటి , ఆమోగ్ దేశ్ పతి , మువ్వశుభ రాజేశ్వరి విచేస్తున్నారు మన సనాతన ధర్మం యొక్క మూలాల పై జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక సమావేశం లో పాల్గొని ప్రజలు విజయవంతం చేయవలసిందిగా నిర్వహకులు కోరారు, కార్యక్రమం లో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర , దూలం గోపి, చదరం నాగేశ్వరావు, మంగ ఈశ్వర్, గంగుపాం జగదీష్ , కోనా వాసు, గంగాధర్,దొడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పి ఎస్ రాజు, బంధం



పరవాడ, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ లో అనకాపల్లి జిల్లా ఉప అధ్యక్షులు గా పరవాడ జడ్పిటిసి పిఎస్ రాజు, కార్యదర్శిగా పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనముగా నియమితులైన పి.ఎస్ రాజు , బంధం నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి సన్మానం చేసి పార్టీకి అండదండగా నిలబడి, కష్టపడి పనిచేసే అనకాపల్లి జిల్లాలో వైసిపి పార్టీని ఎన్నికలకు సంసిద్ధం చేసి రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపిని బలోపేతం చేసేందుకు నిర్విరామంగా కృషి చేయాలని అమర్నాథ్, అదీప్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారవు, వై.సి.పి నాయకులు పైల సత్తిబాబు ( బొబ్బిలి) , మొల్లి వెంకట్, పైల హరీష్, జాబ్ దాస్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం పశు వైద్యాధికారి ఉన్నట్టా...?!!..లేనట్టా...?!!



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలంలోని పశు వైద్యశాలలో గత 3 నెలలుగా వైద్యుడు కనబడక వైద్యం కోసం పశు వైద్యశాలకు వచ్చే పశువులు మూగ రోదన చేస్తున్నాయి. వేలకు వేలు ప్రజాధనాన్ని ప్రభుత్వ జీతాలు గా తీసుకుంటూ ఇక్కడ పశు వైద్యాధికారి విధులు కు పంగనామం పెడుతున్నారని ఇటీవల ఇక్కడ కు కొత్త గా వచ్చిన పశు వైద్యాధికారి జిల్లా అధికారులను, స్థానిక నాయకులు, మీడియా ను మేనేజ్ చేసుకొని వారానికి ఒకటి, రెండు సార్లు వచ్చి సంతకం పెట్టేసి గైరాజారు అయిపోతున్నారని ఆసుపత్రి కి రాకుండా వచ్చిన సంతకం పెట్టేసి కనిపించకుండా పక్కనే ఉన్న మరొక పశు వైద్యాధికారి తో కలసి ఎక్కడికి మాయమైపోతున్నారో స్థానిక గ్రామస్తులు కు అంతుచిక్కని రహస్యం గా మిగిలిపోతుందని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పశువులు వైద్యం కోసం వచ్చే రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు మూగజీవాలు తో కలసి పస్తులు పడుతున్నారు. ఆసుపత్రి తో ఉండే కింద స్థాయి సిబ్బంది వారికి తెలిసితెలియని అరకొర మందులు ఇచ్చి పంపించేస్తున్నారని పశువులు వచ్చే రోగం ఏమిటి వైద్యుడు పరీక్షలు చేసి నిర్ధారించి రోగానికి తగ్గ చికిత్స చేసి మందులు ఇవ్వాలి కానీ దెబ్బ ఒక దగ్గర మందు ఒక దగ్గర అన్నట్టు కింద స్థాయి సిబ్బంది తెలిసి తెలియని మందులు ఇచ్చి పంపించేస్తే వేలల్లో జీతాలు తీసుకుని పశువులు కు వైద్యం చేయడానికి ఆసుపత్రి కి దుమ్మా కొట్టేస్తే వేలాది రూపాయలు ఇచ్చి ఖరీదు చేసిన పశువులు కు సూస్తి చేస్తే ఆసుపత్రి లో వైద్యం చేసే దిక్కు లేకుండా పోతుందని తమ అనారోగ్యాన్ని చెప్పుకోలేని నోరు లేని పశువులు బ్రతుకు తాయో, చస్తాయో తెలియని పరిస్థితుల్లో ఉన్నామని పాడి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యశాలలో కానరాని వైద్యుడు పై జిల్లా పశు వైద్యాధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. నెలకు ఒకసారి సందర్శన కు వచ్చే జిల్లా పశు వైద్యాధికారి సమాచారం ముందుగానే జిల్లా కార్యాలయ సిబ్బంది తో తెలుసుకొని ఆ రోజు మాత్రం పశు వైద్యాధికారి ఆసుపత్రి లో టన్షన్ గా ప్రత్యక్షం అవుతున్నారు. జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీ లు చేసి చర్యలు తీసుకుంటే తప్ప తప్పించుకొని తిరుగుతున్న మాకవరపాలెం పశు వైద్యాధికారి విధుల లో బాధ్యత యుతంగా ఉండరని పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత జిల్లా పశు వైద్యాధికారి ని పాత్రికేయులు వివరణ అడగగా నెలలో ఆసుపత్రి సందర్శన కు వెళ్ళినప్పుడు వైద్యులు అందుబాటులోనే ఉంటున్నారని ఈ సారి ఆకస్మికంగా తనిఖీ చేస్తామని ఫిర్యాదు చేస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## త్రైమాసిక జాబ్ మేళా క్యాలండర్ ఆవిష్కరించిన కలెక్టర్



పాడేరు, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి మొదట త్రైమాసిక జాబ్ మేళా క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. స్థానిక ఐటిడిఎలో జరిగిన మీకోసం కార్యక్రమం అనంతరం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జాబ్ మేళా క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17 వ తేదీన అరకు వాలీ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, మే నెల 2 వ తేదీన పాడేరులో, అదేవిధంగా జూన్ నెల 6 వ తేదీన రంపచోడవరం లో ఈ మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలలో అనేక ప్రముఖ కంపెనీలు పాల్గొని వారికి అవసరమైన నిరుద్యోగులను ఎంపిక చేసుకుని ఉపాధి కల్పిస్తారని, అవసరమైతే శిక్షణను కూడా అందిస్తారని కలెక్టర్ వివరించారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాలకు 94910 57527 నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, డిఆర్ఓ కె. పద్మ లతా, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. రోహిణి , జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ గంగాజి, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యూబా సంఘీభావ నిధి సమీకరణ



చోడవరం, (విశాఖ సమాచారమ్):- అమెరికా సామ్రాజ్యవాద తీవ్ర ఆంక్షలతో విలవిలలాడుతున్న సోషలిస్టు క్యూబా దేశానికి సంఘీభావంగా అఖిలభారత క్యూబా సంఘీభావ కమిటీపిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో నేడు చోడవరంలో క్యూబా సంఘీభావ నిధిని సమీకరించడం జరిగింది. ఫెడరల్ కాస్ట్రో, చిగువేరా ల నాయకత్వంలో ఏర్పడిన క్యూబా దేశంపై అమెరికా వివిధ రూపాల్లో ఆంక్షలు పెట్టి దేశంలో ప్రజలకు తిండి లేకుండా చేయాలని, పసిపిల్లలకు పాలపొడి, ఆహారం, మందులు వంటి అందకుండా చేయాలనే దురుద్దేశంతో పన్నుతున్న కుట్రలకు నిరసనగా భారత దేశంలోని కార్మిక వర్గం నుంచి ఈ సంఘీభావం నిధిని వసూలు చేసి క్యూబా సంఘీభావ కమిటీ నేతృతంలో క్యూబాకు పంపడం జరుగుతుందని సిఐటియు నాయకులు తెలియజేశారు. చోడవరంలోని వివిధ కార్మికుల దగ్గర నుంచి సుమారు 5000 రూపాయలను వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, ప్రేమ్ చంద్రశేఖర్, వేపాడ సత్యనారాయణ, ఎస్వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి లో వడగళ్ల వాన

## వర్షానికి నేలకొరిగిన భారీ విద్యుత్ కటౌట్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. వీచిన గాలులకు పట్టణంలోనే ఎన్టీఆర్ స్టేడియం వద్ద నూకబిక ఉత్సవాల సందర్భంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ కటౌట్ నేలకొరిగింది. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో స్థానికుల ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా ఇక్కడ లక్ష్మీదేవి పాట పాత్రుడు కాలనీలో వర్షపు గాలికి రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అందులో ఒక విద్యుత్ స్తంభం ఒక ఇంటిపై పడడంతో ఇంటి యజమానికి నష్టం వాటిల్లింది. చాలా కాలం తర్వాత వర్షం వడగళ్లతో పడడంతో పిల్లలు వాటికోసం ఎగబడ్డారు.

# డిజి 'డల్‌సేవలు'



**విజయనగరం అర్బన్:** ల్లాలో సచివాలయ సిబ్బంది తీరు విమర్శల పాలవుతోంది. పీజీఆర్ఎస్ వినతుల ఆడిట్, సేవా రుసుముల చెల్లింపు అంశాల్లో వీరు వ్యవహరిస్తున్న విధానంపై ఉన్నతాధికారులు అక్షింతలు వేశారు.

ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) వినతుల ఆడిట్‌లో జాప్యాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఫిర్యాదులు పరిష్కరించిన తీరుపై గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులు లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాలని గత నెల 10న ఆదేశించింది. లబ్ధిదారుల వివరాలను కార్యదర్శుల లాగిన్లకి పంపించారు. సచివాలయ అధికారులు దీన్ని పట్టించుకోకపోవడంతో గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. శుక్రవారం గూగుల్ మీట్ నిర్వహించి ఆడిట్‌ను పూర్తి చేయాలని సచివాలయాల వారీగా కార్యదర్శులను ఆదేశించారు.

జిల్లాలో 626 సచివాలయాలున్నాయి. ఇందులో 172 సచివాలయాల్లో కార్యదర్శులు కనీసం తమ లాగిన్లను చూడని పరిస్థితి ఉంది. మిగిలిన సచివాలయాల కార్యదర్శులు లాగిన్లను పరిశీలించినా అభిప్రాయ సేకరణలో వెనుకంజలో ఉన్నారు. శుక్రవారం నాటికి పదిశాతం కూడా జరగలేదని అధికారులు ధ్రువీకరిస్తున్నారు.

కార్యదర్శులు ఫిర్యాదుదారుల నుంచి తొమ్మిది అంశాలపై అభిప్రాయాన్ని సేకరించాలి. సంబంధిత అధికారులు ఫిర్యాదుదారునితో చక్కగా మాట్లాడారా? లేదా? ఓర్పు, సహనంతో విన్నారా?లేదా? వంటివి ప్రధానమైనవి. చివరగా అధికారులకు ఎంత రేటింగ్ (1-5) ఇవ్వవచ్చో లబ్ధిదారులే తెలియజేసేలా పొందుపర్చారు. ఆయా అంశాలపై సేకరించిన సమాచారాన్ని కార్యదర్శులు యాప్‌లో నమోదు చేయాలి.

**రుసుముల్లోనూ..**

సచివాలయాల్లో అమలు చేస్తున్న 542 ఇ-సేవలు పొందేందుకు ప్రజలు చెల్లించిన రుసుములను కార్యదర్శులు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు జమచేయాలి. కొందరు చెల్లించడం లేదు. జిల్లాలో రూ.34 లక్షలు చెల్లించాల్సి ఉండగా.. ఇందులో 2024కి సంబంధించి రూ.6.80 లక్షలున్నాయి. ఈ మొత్తాన్ని సోమవారం నాటికి ప్రభుత్వానికి చెల్లించాలని డిజిటల్ సహాయకులకు ఆదేశించారు. ఇక మీదట వారంలో మూడుసార్లు రుసుముల మొత్తాలు చెల్లించేలా ఆదేశాలు వచ్చినట్లు జిల్లా సచివాలయ అధికారిణి రోజారాణి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఆడిట్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# స్మశాన వాటికకు నిధులు మంజూరు



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని సిహెచ్ నాగా పురం గ్రామంలో స్మశాన వాటికకు సభాపతి అయ్యన్నపాత్రుడు 10 లక్షల రూపాయలు గ్రాంటు మంజూరు చేయడం తో శనివారం స్మశాన వాటికకు కూటమి నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొప్పన ప్రసాదు, సేనాపతి వరహాల బాబు, గలాసుల చిన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సభాపతి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ యొక్క నిధులకు ఒక షెడ్డు,బోరు వేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క అభివృద్ధికి ఈ డబ్బులు సరిపోవని ఇంకొక 20 లక్షల రూపాయలు అవసరం ఉందని అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి 20 లక్షలు రూపాయలతో ప్రహరీ గోడ,సిసి రోడ్డు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి దేశానికి తీరని లోటు

## అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్



(ఫైల్ ఫోటో)

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** వనజీవి రామయ్య మృతి సమాజానికి తీరని లోటు ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను మన దేశం కోల్పోయింది అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ విచారం వ్యక్తం చేశారు. ఇంటిపేరును వనజీవిగా మార్చుకున్న దరిపల్లి రామయ్య జీవితం అందరికీ ఆదర్శం కోటికి పైగా మొక్కలు నాటి రికార్డు సృష్టించారు. కొన్ని నెలల క్రితం హైదరాబాదులో ఎక్స్పీరియం పార్కు ప్రారంభోత్సవంలో రామయ్య గారి దంపతులకు సన్మానించడం వారితో ప్రకృతి గురించి చర్చించె అవకాశం రావడం పట్ల ఎప్పటికి గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉండిపోతారని కొనియాడారు. పద్మశ్రీ అవార్డు ఆయన సేవలకు ఒక గుర్తింపు మాత్రమే, కానీ ఆయన చూపించిన మార్గం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుంది అని మనందరం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని తెలిపారు. వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మనం ఒక మొక్కను నాటడమే వనజీవి రామయ్య కి అందించే నిజమైన నివాళులు అని తెలియజేశారు.

# కంచి కామకోటి శంకర విద్యాలయాలకు స్పాట్ అడ్మిషన్‌లు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చంద్ర శేఖర సరస్వతి విశ్వ మహావిద్యాలయం, సాంప్రదాయ పాఠశాల, శ్రీ శంకర సంస్కృతి పాఠశాల, శ్రీ శంకర సరస్వతి పాఠశాల, శాస్త్ర సారణి పాఠశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల, శ్రీ కంచి కామకోటి శంకర విద్యాలయ తదితర విద్యాసంస్థలలో నిర్వహించే వివిధ కోర్సులకు ఈ నెల 12,13 మరియు 21 తేదీలలో విశాఖపట్నం శంకరమఠంలో స్పాట్ అడ్మిషన్ లు నిర్వహిస్తున్నట్లు సాంప్రదాయ పాఠశాల కోఆర్డినేటర్ లక్ష్మీ మందాత తెలిపారు. అడ్మిషన్ల తొలిరోజు కార్యక్రమాన్ని ఉద్దేశించి శంకరమఠంలో ఆమె మాట్లాడుతూ... కులమతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు అతితక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందచేస్తున్న విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్ లను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆయా విద్యాసంస్థల్లో ఆరవతరగతి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాస్టల్ వసతి కూడా ఉందని, విద్యానంతరం ప్లేస్ మెంట్ సదుపాయం కూడాలభిస్తుందన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎమ్ఈసీ, సీఈసీ విద్యార్థులకు జీఈఈ, నీట్, సీఏ, ఫౌండేషన్, క్లాట్ ప్రత్యేక పరీక్షల కోసం శిక్షణ కూడా లభిస్తుందన్నారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. సనాతన ధర్మంలో పొందుపరచబడిన సాంప్రదాయ విలువలతో కూడిన శ్రేష్ఠమైన విద్యను విద్యార్థులకు అందించడమే శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవిద్యాసంస్థల లక్ష్యమని వెల్లడించారు. కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల బాలుర విభాగానికి కృష్ణవేణి సుబ్రహ్మణ్యం అడ్మిషన్లు స్వీకరించగా, ఒంగోలు పొదిలి సీబీఎస్ఈ బాలుర పాఠశాలకు అశ్విన్ కుమార్ అడ్మిషన్ లు స్వీకరించారు. కంచి యూనివర్సిటీకి లోకేష్ అడ్మిషన్లను స్వీకరించారు.

# మట్టి రోడ్డు లేకుండా నర్సీపట్నం మున్సిపాలిటీ



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** మున్సిపాలిటీ మట్టి రహిత ప్రాంతంగా మారుతుంది. మున్సిపాలిటీలో మట్టి రహితంగా ఉన్న రోడ్లు అన్ని సిమెంటు రోడ్లు నిర్మించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చర్యలు తీసుకుంటున్నారని, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో వార్డుల పర్యటనలో భాగంగా, వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి శనివారం పెదబొడ్డేపల్లి ప్రాంతంలోని 10, 11, 12, 14, 15వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, గతంలో అయ్యన్నపాత్రుడు చేపట్టిన పాదయాత్రకు స్థానికులు బ్రహ్మరథం పట్టారని, ఆ సమయంలో యువత భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. పెదబొడ్డేపల్లిలో మౌలిక సదుపాయాల కల్పనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.55 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. పెదబొడ్డేపల్లి ప్రాంతం ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నదని, అయితే ఇటీవల కొంతమంది యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం ఉందని, దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ వ్యవస్థ ద్వారా ఇటువంటి కార్యకలాపాలపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజలు తమ జీవిత శైలిని మంచిగా మార్చుకోవాలని సూచించారు.

అదే విధంగా, పెదబొడ్డేపల్లిలోని అమ్మవారి గుడి నిర్మాణానికి అయ్యన్నపాత్రుడు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు శంకుస్థాపన జరిపినట్లు తెలిపారు. మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ గుడివాడ రాజునాయుడు, 11వ వార్డ్ ఇంచార్జ్ రెడ్డి రాజు, చల్ల పోతురాజు, 12వ వార్డ్ యాదగిరిదాస్, జల్లూరి రాజా, 14వ వార్డ్ జోగిపాలెం కౌన్సిలర్ ఇటమశెట్టి వరహాలమ్మ, సత్తిబాబు, 15వ వార్డ్ రెడ్డి అప్పలనాయుడు, ఇతర వార్డ్ కౌన్సిలర్లు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల జానపద నృత్యాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 15 వ రోజు శుక్రవారం రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విశాఖపట్నంకు చెందిన నృత్య దీపిక కూచిపూడి అకాడమీ నాట్య చారిని ఎల్ ఇంద్రాణి నరేంద్ర శిక్షణలో చిన్నారులు చేసిన జానపద నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గాజువాక కు చెందిన శ్రీ గౌరీ అన్నమయ్య కోలాట బృందం ఎన్. రామ బుజ్జి, ఎన్. లక్ష్మి ,బి. రమాదేవి ఆధ్వర్యంలో కోలాటాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు (గవరపాలెం గౌరీ పరమేశ్వరుల కమిటీ చైర్మన్), బుద్ధ అప్పారావు (రిటైర్డ్ కాలేజ్ ప్రిన్సిపల్), విల్లూరి హరికృష్ణ (గవర కార్పొరేషన్ డైరెక్టర్), పొలిమేర నాయుడు (బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు), బొడ్డేడ నాగేశ్వరరావు (బిజెపి నాయకులు) పాల్గొన్నారు. శాసనసభ్యుడు కొణతాల రామకృష్ణ నేతృత్వంలో భీమరిశెట్టి రామ్కి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

**ఆనందపురం, (విశాఖ సమాచారమ్):-** ఇంటర్ బోర్డు వెల్లడించిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఆనందపురం కస్తూర్బా విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు విద్యాలయం ప్రిన్సిపల్ లావణ్య శనివారం వెల్లడించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో విద్యార్థులు మంచి మార్కులతో ముందున్నారన్నారు. ప్రథమ సంవత్సరంలో ఎల్. యామిని 452 /470 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో కే.వసంత 975/1000, హేమలత 958 /1000 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారన్నారు. 85% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మిగిలిన విద్యార్థులు స్వల్ప మార్కులతో ఒక్కొక్క సబ్జెక్టును తప్పారని పేర్కొన్నారు.

# జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు 16 మంది ఎంపిక



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ఈ నెల 20 నుండి 22వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రం కోట లో జరుగనున్న కుస్తీ పోటీలకు జిల్లా నుండి ఎంపికైన 16 మంది విద్యార్థులు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి కలెక్టర్ ఆశీస్సులు తీసుకున్నారు. శుక్రవారం ఐటిడిఎలో జరిగిన మీ కోసం కార్యక్రమం అనంతరం కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల పిడిలు నూక రాజు, సింహాచలం ల ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు 16 బంగారు పథకాలను, రెండు కాంస్య పథకాలను సాధించి కలెక్టర్ వద్ద ప్రదర్శించి కలెక్టర్ చేతుల మీదుగా పథకాలను పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా బంగారు పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేసి డా. అభిషేక్ గౌడ, డిఆర్ఓ కె. పద్మ లత, కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల పిడిలు నూక రాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా లో మరో ప్రమాదం... ఒకరు మృతి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మసిటీలో గ్లాండ్ ఫార్మ పరిశ్రమలలో కాంట్రాక్టర్ కార్మికుడు పనిచేస్తూ కుప్పకూలిపోయాడు యాజమాన్యం వెంటనే స్పందించి హాస్పిటల్ తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. బవిరిశెట్టి నాగేశ్వరరావు 52 పరిశ్రమలో క్లీనింగ్ పనులు నిర్వహిస్తుండగా క్లీనింగ్ మిషన్ నడుపుతూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందినట్లు యాజమాన్యం తెలియజేస్తుంది. దీనిపై సమగ్ర విచారణ చేసి కార్మిక కుటుంబం ఆదుకోవాలని, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుడు నాగేశ్వరరావు అనకాపల్లి మండలం తుంపాల గ్రామానికి చెందిన కార్మికుడు. పరిశ్రమలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. కార్మికుల యొక్క రక్షణ భద్రత సంక్షేమాన్ని యాజమాన్యాలు నిత్యం పర్యవేక్షించాలని గని శెట్టి అన్నారు. కార్మిక కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. పరిశ్రమ గేటు వద్ద మీడియాతో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు టి మల్లేశ్వరరావు, కే కృష్ణ, చిన్నారావు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధికి కృషి చేస్తా

## ఎం.పి.పి. లొంబోరి అప్పలరాజు



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** జి.మాడుగుల మండలం 17పంచాయతీ లలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ లొంబోరి అప్పలరాజు అన్నారు. బీరం సచివాలయంలో జరిగిన కార్యక్రమములో నూతనంగా ఎన్నికైన ఎంపీపీ లొంబోరి అప్పలరాజు కు వచ్చిన నూతనంగా వచ్చిన సెక్రెటరీ గారికి పూలగుచ్చంతో స్థానిక సర్పంచ్ మాధుల రత్నకుమారి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిపి అప్పలరాజు మాట్లాడుతూ బేరం పంచాయతీకి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కార్యదర్శి సర్పంచ్ కు సహకరించి మంచి పరిపాలన అందించాలని అభివృద్ధి పరిపాల చేయాలని సంక్షేమ పథకాలు అందించాలని పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీపీ అప్పలరాజును పంచాయతీ కార్యదర్శిని సన్మానించారు. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సోమిలి చిట్టిబాబుతో పాటు కూటమి. టి డి పి. జనసేన బిజెపి నాయకులు కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు. మాదుల రామన్న కొటారి బొంజు బాబు రాంబాబు కొటారి లక్ష్మయ్య మధుల సింహాచలం అప్పారావు కి మూడు జి వెంకట్ నాగేశ్వరరావువార్డు నెంబర్ కూడా చిరంజీవి కిల్లోడు మచ్చలింగం పీస కమిటీ ఉపాధ్యక్షులు వారు జి కృష్ణ చారి కె కృష్ణారావు బి లక్ష్మయ్య ఎస్ లక్ష్మయ్య కామేశ్వరరావు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకు 10 వారాల వేతనాలు ఇవ్వాలి : సిఐటియు



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని హరిపాలెం గ్రామంలో గొల్ల కాలువ లో ఉపాధి పని చేస్తున్న ప్రాంతంలో శనివారం సి పి ఐ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము సంఘం నాయకులు కె రామ సదాశివరావు సిఐటియు మండల కన్వీనర్ కే సోమనాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు 10 వారాల కూలి వేతనాలు ఇవ్వాలని కోరారు.

# క్రీడా సమాచారమ్

## ఏ విషయంలోనూ మేం కాంప్రమైజ్ కాలేదు

### మైక్ హస్సీ



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కష్టాల్లో పడింది. ప్లేఆఫ్స్ సంగతి పక్కనపెడితే.. పాయింట్ల పట్టికలో అట్టడుగుకు పడిపోయే ప్రమాదం తప్పేలా లేదు. వరుసగా ఐదు ఓటములతో సీఎస్కే ప్రస్తుతం 9వ స్థానంలో కొనసాగుతోంది. సొంత మైదానం చెపాక్‌లోనూ ఈ జట్టుకు చుక్కెదురైంది. తమ జట్టులో ఇప్పటికీ సరైన ప్లేయర్లు ఉన్నారని తాము భావిస్తున్నట్లు సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ వెల్లడించాడు.

"మా టీమ్ బాగానే ఉంది. జట్టులో ఆటగాళ్లంతా మంచి ప్లేయర్లే. అయితే, వారిలో కొంచెం ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తాం. మున్ముందు నాణ్యమైన క్రికెట్ ఆడేలా ప్రోత్సహిస్తాం. బ్యాటింగ్, బౌలింగ్ లేదా ఫీల్డింగ్ ఏదైనా సరే చురుగ్గా ఉండేలా చూస్తాం. మా ఆటతీరుపై చాలా రకాల వ్యాఖ్యలు వస్తున్నాయి. కానీ, మా ప్లేయర్లను ఎప్పుడూ వారు ఆడేవిధంగా కాకుండా భిన్నంగా ఆడాలని అడగం. సహజంగా ఆడితే ఫలితం బాగుంటుంది. ఐపీఎల్‌లో వారి తరహాలో ఆడుతున్న తీరు బానే ఉంది. కాబట్టి ఎవరిపైనా ఒత్తిడి తీసుకురాం" అని హస్సీ వెల్లడించాడు.

**అలా పోల్చడం సరికాదు..**

శివమ్ దూబె, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్, దీపక్ హుడా వంటి ప్లేయర్లతోనే సీఎస్కే మిడిలార్డర్ నడుస్తోంది. విఫలమవుతున్నా సరే వారికే అవకాశాలు ఇవ్వడంపై మాజీల నుంచి విమర్శలూ వచ్చాయి. గతంలో గొప్ప ప్లేయర్లు ఆడి సీఎస్కే స్థాయిని పెంచారని.. ఇప్పుడు మాత్రం కాంప్రమైజ్ కావాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యలు వినిపించాయి. వీటిపై హస్సీ స్పందిస్తూ.. "ఈ అంశంపై నేను వాదిస్తా. అంతేకానీ అంగీకరించను. గతంలో షేన్ వాట్సన్, అజింక్య రహానె వంటి ప్లేయర్లతో మిడిలార్డర్ బలంగా ఉండేది. జట్టు కోసం చాలా మంచి ఇన్నింగ్స్ ఆడారు. ఇప్పుడున్న వారిలోనూ ఆ స్థాయి ప్లేయర్లు ఉన్నారు. వారిని గుర్తించి అత్యుత్తమ ప్రదర్శనను వెలికితీసేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాం. రిజర్వ్ బెంచ్ పైనా తమ అవకాశాల కోసం వేచి చూసే మంచి ప్లేయర్లున్నారు. ఒక్కసారి జోష్ వచ్చిందంటే టాప్-4లోకి రావడం పెద్ద కష్టమేం కాదు" అని హస్సీ తెలిపాడు.

## నా నుంచి క్రికెట్ కోరుకోండి.. ఇంగ్లిష్ కాదు

### - పాక్ కెప్టెన్ రిజ్వాన్



**ఇంటర్నెట్ డెస్క్:** తన ఆంగ్ల భాషపై సోషల్ మీడియాలో వస్తోన్న ట్రోలింగ్‌ను చూసి పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ భావోద్వేగానికి గురయ్యాడు. దేశం తన నుంచి నాణ్యమైన క్రికెట్‌ను కోరుకుంటుందని.. ఇంగ్లిష్ కాదని వ్యాఖ్యానించాడు. తనకు వచ్చిన భాషలోనే మాట్లాడుతానని.. బయట ఏమనుకున్నా పట్టించుకోనని వెల్లడించాడు. తన పని పాక్ కోసం క్రికెట్ ఆడటమేనని.. మంచి ఇంగ్లిష్ మాట్లాడటం కాదని పేర్కొన్నాడు.

"బయట నుంచి చాలా వ్యాఖ్యలు వినిపిస్తూ ఉంటాయి. వాటిని లెక్కచేయను. నేనొక విషయంలో మాత్రం గర్వంగా ఫీలవుతా. ఏం మాట్లాడినా నా మనసులో నుంచి వస్తుంది. నాకు ఇంగ్లిష్ బాగా రాదు. సరైన చదువు లేదని ఇప్పటికీ నేను పశ్చాత్తాప పడుతుంటా. అంతకానీ పాక్ కెప్టెన్‌గా ఉంటూ ఇలాంటి ఇంగ్లిష్ మాట్లాడుతున్నందుకు ఒక్క శాతం కూడా సిగ్గుగా భావించను.

నా నుంచి ఇంకా బాగా క్రికెట్ ఆడాలని డిమాండ్ చేయండి. ఇంగ్లిష్ గురించి కాదు. నేను పెద్ద చదువులను పూర్తి చేయలేదు. అందుకే, ఇంగ్లిష్‌లో ఇబ్బంది పడుతుంటా. నా జూనియర్లకు ఈ విషయంలో ఓ సూచన ఇస్తుంటా. బాగా చదువుకొని క్రీడల్లో రావాలి. లేదా చదువును కొనసాగించాలని సూచిస్తా. అప్పుడు మంచి ఇంగ్లిష్ మాట్లాడే అవకాశం ఉంటుంది. ఇప్పుడైతే నేను క్రికెట్‌ను వదిలి ప్రొఫెసర్‌గా మారలేను. నాకంత సమయం కూడా లేదు" అని రిజ్వాన్ వ్యాఖ్యానించాడు.

## దిల్లీలో దుమ్ము దుమారం.. రోహిత్ వీడియో వైరల్



**ఇంటర్నెట్ డెస్క్:** ఆదివారం దిల్లీ క్యాపిటల్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడనుంది. ఇప్పటికే దిల్లీకి చేరుకున్న హార్దిక్ సేన ప్రాక్టీస్‌ను ముమ్మరం చేసింది. అయితే, దిల్లీ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పటికే దిల్లీ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ దుమ్ము ఎఫెక్ట్ ముంబయి ఇండియన్స్ జట్టుపైనా పడింది. ఆ జట్టు ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తుండగా విపరీతంగా దుమ్ము వచ్చేసింది. అదే సమయంలో రోహిత్ తన సహచరులను వెనక్కి వచ్చేయండంటూ పిలుస్తూ అరిచిన వీడియోలు వైరల్‌గా మారాయి. కోచ్ మహేల జయవర్ధెనె, లసిత్ మలింగతోపాటు దీపక్ చాహర్, బౌల్ట్ ఆటగాళ్లు పరుగులు పెట్టారు. రోహిత్ మాట్లాడుతూ.. "నువ్వు ఎందుకు నా వీడియో తీస్తున్నావు? అటువైపు రికార్డ్ చేయి" అని వ్యాఖ్యానించాడు.

**ముంబయికి ఒకే ఒక్క విజయం..**

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కేవలం ఒక్క విజయాన్ని మాత్రమే సాధించింది. ఐదింట్లో నాలుగు ఓటములు ఎదురయ్యాయి. ఇప్పుడు దిల్లీతో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైతే మాత్రం ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారతాయి. మరోవైపు దిల్లీ వరుస విజయాలతో జోష్ మీదుంది. నాలుగుకు నాలుగు విజయాలు సాధించి ప్లేఆఫ్స్ దిశగా సాగుతోంది.

## ధోనీ ఔట్ కాదా ?

### థర్డ్ అంపైర్ నిర్ణయం వివాదాస్పదం



**ఇంటర్నెట్ డెస్క్:** కోల్‌కతాతో మ్యాచ్‌లో చెన్నై 103 పరుగులకే పరిమితమైంది. అయితే, ధోనీ ఔట్‌పై థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు నెట్టింట దుమారం రేపింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు వరుసగా ఐదో ఓటమి. ధోనీ నాయకత్వం చేపట్టినా ఆ జట్టు పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదు. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ అలవోకగా విజయం సాధించింది. అయితే, ధోనీ ఔట్ నిర్ణయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. స్పష్టంగా చూడకుండానే ఔట్ ఎలా ఇస్తారంటూ సీఎస్కే అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ 4 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు మాత్రమే చేశాడు. సునీల్ నరైన్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔటయ్యాడు. కోల్‌కతా అప్పీలు చేయగానే ఫీల్డ్ అంపైర్ ఔట్ ఇచ్చాడు. వెంటనే ధోనీ రివ్యూకి వెళ్లిపోయాడు. సాధారణంగా ధోనీ సమీక్షకు వెళ్లాడంటే కచ్చితంగా సానుకూల నిర్ణయం వస్తుందనేది ఫ్యాన్స్ అభిప్రాయం. ఈసారి మాత్రం మరోలా రావడం.. అదీనూ తప్పిదం కావడంతో నెట్టింట విమర్శలకు తెరలేపింది. సమీక్షలో బంతి బ్యాట్ అంచును తాకినట్లు కొంచెం 'స్పైక్స్' కనిపించాయి. కానీ, థర్డ్ అంపైర్ మాత్రం 'ఔట్' ఇచ్చేశాడు. ఈ నిర్ణయంపై మాజీ క్రికెటర్ మార్క్ బౌచర్ కూడా ఆశ్చర్యపోయాడు.

"నేను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నప్పుడే ఈ నిర్ణయం రావడంతో కాస్త ఆశ్చర్యానికి గురయ్యా. అల్ట్రాఎడ్జ్‌లో వచ్చిన స్పైక్స్‌ను థర్డ్ అంపైర్ పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. బ్యాట్‌కు బంతి చాలా దగ్గరగా వెళ్లినట్లుంది. అయితే, థర్డ్ అంపైర్స్‌కు కొన్ని కొలమానాలు ఉంటాయని చెప్పడం జరిగింది. మనకు అక్కడ కాస్త స్పైక్స్ కనిపించాయి. కానీ, థర్డ్ అంపైర్ ఎన్నో ఫ్యాక్టర్స్‌ను పరిశీలించినట్లు ఉంది. స్పైక్స్ ఎలా వచ్చింది? చిన్నదా? పెద్దదా? అనేది కూడా గమనించి ఉండొచ్చు. పాదం కదలిక జరిగినప్పుడూ స్పైక్స్ వస్తుంటాయని నిపుణుల మాట" అని బౌచర్ వ్యాఖ్యానించాడు.

### ఇంటర్మీడియట్ ఫలితాలలో

## జిబిఆర్ విద్యార్థుల ప్రతిభ




**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారు శనివారం విడుదల చేసిన ఫలితాల్లో జిబిఆర్ విద్యార్థులు తమ ప్రతిభ చాటారు సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు పి నాగ విష్ణు వర్ధని 989 మార్కులతోనూ బి విశాల 987 పీఎం లక్ష్మి సాయి 984 సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కు లకు ఎం భవ్య మాధురి. 987 ఎం విజయలక్ష్మి 986 ఎస్ఎంఎస్ లక్ష్మి 982 సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులకు ఎస్ అనూష 959 టీ ఎల్ స్రవంతి 940 ఎస్ లక్ష్మీ దుర్గ 900 ఏ మీనాక్షి 900 మార్కులు సీనియర్ హెచ్ ఈ సి విభాగంలో 1000 మార్కులు గాను బి హర్షిని 934 మార్కులతో జూనియర్ సీఈసీ విభాగంలో 500 మార్కులు గాను ఎం ప్రజ్ఞశారిన్ 465 ఎంసీ నిహారిక 459 పీ మానస 4 15 మార్కులు జూనియర్ హెచ్ ఈ సి విభాగంలో 500 మార్కులు గాను 425 మార్కులు సాధించి సాధించి నియోజకవర్గ మొదటి స్థాయిలో నిలిచినారు అలాగే జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను వి లక్ష్మీ వాని 463 డి ఎస్ వి పూజిత 463 పి పావని సాయి 462 కే ఎస్ ఎస్ టి రెడ్డి 461 డి రమ్య 461 జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులు గాను ఎం అఖిల 422 ఐ ఎస్ భార్గవి 418 ఎస్ ఆకాంక్ష 414 మార్కులు సాధించారు జూనియర్ ఇంటర్లో 400 మార్కులు పైన సాధించిన విద్యార్థులు 87 మంది సీనియర్ ఇంటర్మీడియట్ లో 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 103 మంది ఈ విధమైన మొదటి స్థానంలో ఫలితాలను తీసుకువచ్చిన విద్యార్థులను వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం ప్రారంభించిన 2016 నుండి వరుసగా తొమ్మిదో సారి నియోజకవర్గ మొదటి స్థాయి నిలవడం తనకు ఆనందంగా ఉందని తెలియజేశారు ఇంటర్మీడియట్ అకడమిక్ డైరెక్టర్ జి జగన్నాథరెడ్డి కళాశాల డైరెక్టర్లు బి రత్నారెడ్డి డివిఆర్ఏ పా పిరెడ్డి కే హరినాధ రెడ్డి స్కూల్స్ డీన్ జి హరిప్రసాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి లు విద్యార్థులను అభినందించరు.

## భారత్‌లో ఎందుకంత బిజీగా ఉంటారు?

### నిఖిల్ కామత్ ప్రశ్నకు బిల్‌గేట్స్ సమాధానం




**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రముఖ జిరోదా సంస్థ సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ప్రపంచ కుబేరుల్లో ఒకరు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గతేడాది పాల్గొన్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన రెండో భాగాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాడ్‌కాస్ట్‌లో పలు ఆసక్తిర విషయాల గురించి వీరిరువురూ చర్చించుకున్నారు. భారత్ లో ఉన్నన్ని రోజులు ఎందుకు బిజిబిజీగా కనిపిస్తారని నిఖిల్ ప్రశ్నించారు. దీనికి గేట్స్ చాలా ఫన్నీగా బదులిచ్చారు.


'ఎందుకంటే అలా ఉండటం నాకు చాలా సరదాగా ఉంటుంది. కఠినంగా ఉంటూ పనిచేయాలి అనుకుంటూ మిమ్మల్ని మీరు మోసం చేసుకోకూడదు' అని ఆయన పేర్కొన్నారు. గేట్స్ ఇప్పటికే అనేకసార్లు భారత్‌లో పర్యటించారు. ఈ ఏడాది మార్చిలోనూ ఆయన ఇక్కడికి వచ్చారు. ఆ సమయంలో ప్రధాని మోదీతో సహా పలువురు కేంద్ర మంత్రులను కలిశారు.

ఇక, పెట్టుబడుల కోణంలో అధిక జనాభా మంచిదా, కాదా అని నిఖిల్ ప్రశ్నించారు. దీనికి గేట్స్ బదులిస్తూ.. దాదాపు రెండేళ్లలో ఏఐ అన్నింటినీ మార్చేస్తుందన్నారు. ప్రజలు తొందరగా పదవీ విరమణ చేసేయొచ్చని, పని వారాలు కూడా తగ్గిపోతాయన్నారు. ప్రజలు తమ సమయాన్ని ఎలా గడపాలి అనే దానిపై ఆలోచనలు చేయాల్సిఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తనకు పని లేకపోయినా తాను దాన్ని కల్పించుకుంటున్నానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రజలు కూడా ఏఐతో వచ్చే మార్పుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ పాడ్‌కాస్ట్‌లో గేట్స్ దాతృత్వం గురించి కూడా చర్చించుకున్నారు.

## మార్కెట్లకు ట్రంప్ ఉపశమనం

- టారిఫ్‌ల వాయిదాతో కొనుగోళ్ల ఉత్సాహం
- రూ.7.85 లక్షల కోట్లు పెరిగిన సంపద






మనదేశ ఉత్పత్తులపై విధించిన 26% సుంకాలను జులై 9 వరకు నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించడంతో, శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ పరుగులు తీశాయి. అమెరికా-చైనా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు తీవ్రమైనందున, అంతర్జాతీయ సంకేతాలు ప్రతికూలంగా ఉన్నా మదుపర్లు పట్టించుకోలేదు. బ్యాంకింగ్, చమురు, లోహ షేర్లు కొనుగోళ్లతో కళకళలాడాయి. నిఫ్టీ మళ్లీ 22,900 పాయింట్ల స్థాయికి చేరువైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 58 పైసలు బలపడి 86.10 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు ధర 0.32% పెరిగి 63.53 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ శుక్రవారం ఒక్కరోజే దాదాపు రూ.7.85 లక్షల కోట్లు పెరిగి రూ.401.67 లక్షల కోట్ల(4.66 లక్షల కోట్ల డాలర్లు)గా నమోదైంది.

సెన్సెక్స్ 988 పాయింట్ల (క్రితం ముగింపు 73,847) లాభంతో 74,835.49 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 1,620.18 పాయింట్ల లాభంతో 75,467.33 వద్ద గరిష్ఠాన్ని తాకినా, చివరకు 1,310.11 పాయింట్ల లాభంతో 75,157.26 వద్ద ముగిసింది. నిఫ్టీ 429.40 పాయింట్లు రాణించి 22,828.55 పాయింట్ల దగ్గర స్థిరపడింది.

**మార్కెట్ లాభాలకు కారణాలివే..**

90 రోజుల్లోపు అమెరికాతో ఒప్పందంపై ఆశలు: మనదేశంపై విధించిన 26% సుంకానికి అమెరికా 90 రోజుల విరామం ఇవ్వడంతో.. ఈలోగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. చైనాపై అమెరికా 145% సుంకం విధించగా, అమెరికా ఉత్పత్తులపై 125% సుంకం విధిస్తున్నట్లు చైనా ప్రకటించడంతో.. వివాదం తీవ్రమైంది. ఈ నేపథ్యంలోనే చైనాలో పెట్టుబడులు ఉపసంహరించి, భారత్ ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టాలనే ధోరణి పెరిగి, ఎఫ్ఐఐల నుంచి సానుకూలత లభించింది.

**ఆర్‌బీఐ రేట్ల కోత:** రిజర్వ్ బ్యాంక్ కీలక రెపో రేటును వరుసగా రెండో సారి 0.25% తగ్గించడం.. విధాన వైఖరి తటస్థం నుంచి సర్దుబాటు ధోరణికి మారడం, రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతంగా ఉండొచ్చన్న అంచనాలు కలిసొచ్చాయి.

**షార్ట్‌కవరింగ్ కొనుగోళ్లు:** ఇటీవల మార్కెట్ క్షీణతతో షార్ట్ పొజిషన్లు తీసుకున్న మదుపర్లు, తాజా పరిణామాలతో లాంగ్ పొజిషన్లకు మారారు. దేశీయ మార్కెట్లు లాభపడటానికి ఇది కారణమైంది.

కార్పొరేట్ ఫలితాలపై అంచనాలు: 2024-25 నాలుగో త్రైమాసికంలో కంపెనీలు, ముఖ్యంగా బ్యాంకులు మెరుగైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించొచ్చన్న అంచనాలు కొనుగోళ్లకు దారితీశాయి.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com